పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ | డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ | తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | ఏలూరు

# జిల్లాలో 407.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు



**పోడూరు, పెన్ పవర్, జూలై -30:** జిల్లాలో గడిచిన 24 గంటల్లో 407.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది, సోమవారం ఉదయం 8 గంటల నుండి మంగళవారం ఉదయం 8 గంటల వరకు ఈ వర్షపాతం నమోదు అయినట్లు వాతావరణ శాఖ అధికారి వెల్లడించారు. అత్యధికంగా 40.2 మిల్లీమీటర్ల వర్షపాతం పాలకొల్లు నమోదు కాగా అత్యల్పంగా 2.4 మిల్లీమీటర్ల వర్షపాతం మొగల్తూరు మండలంలో నమోదు అయింది. జిల్లాలోని 20 మండలాల్లో సరాసరి 20.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు వారు తెలిపారు

# ముంపు నివారణ శాశ్వత పరిష్కారానికి ఆలోచన



● రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రత్యేక కార్యదర్శి గుడికి రాజశేఖర్

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్,జులై 30 :** ప్రతి ఏడాది పంట పొలాలు ముంపునకు గురికాకుండా శాశ్వత పరిష్కారానికి ఆలోచన చేయనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్ తెలిపారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా తాడేపల్లిగూడెం మండలం నందమూరు, ఆరుళ్ళ, నవాబుపాలెం, జగన్నాధపురం, మాధవ రం, అప్పారావుపేట ప్రాంతాల్లో నీటి ముంపునకు గురై దెబ్బతిన్న పంట పొలాలను మంగళవారం ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రైతులతో మాట్లాడారు. ఈ పర్యటనలో రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఢిల్లీ రావు, పశ్చిమగో దావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, తాడేపల్లిగూడెం శాసన సభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్, సంబంధిత అధికారులు ఉన్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ప్రతి ఏడాది వరదలు, వర్షాలు కారణంగా పెద్ద మొత్తంలో పంట నష్టపోతున్నామని, పంట పొలాలు ముంపునకు గురికాకుండా శాశ్వత పరిష్కారం చూపా లన్నారు. అలాగే తక్కువ పంట కాలపరిమితి కలిగిన పిఆర్ 126 వెరైటీని సాగు చేసుకుంటామని చెప్పారు. పిఆర్ 126 వెరైటిని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అనుమతించ నందున దళారుల ద్వారా అమ్మకాలు చేసుకుంటు న్నట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలుకు అనుమతి ఇవ్వాలని కోరారు. అలాగే ప్రస్తుత పంట నష్ట పరిహారాన్ని వెంటనే అందజేయాలని రాష్ట్ర సహకార శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శికి రైతులు విన్నవించారు.

-4 లో

# వరద ముంపు బాధితుల
## సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే శిరీష దేవి

ప్రతి ఒక్క నిర్వాసితునికి న్యాయం జరుగుతుంది

ప్రతి ఒక్క కుటుంబానికి 3 వేలు నగదు 25 కేజీలు బియ్యం పంపిణీ

జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్



**కూనవరం,పెన్ పవర్,జూలై 30.** వరద బాధితులందరికీ ప్రభుత్వం తరుపున అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని,బాధితులెవ్వరూ ఆందోళన చెందవద్దని ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి,జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ స్పష్టం చేశారు.కోతులగుట్ట ఏపీఆర్ స్కూల్ నందు వరద బాధితులకు ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో రంపచోడవరం శాసనసభ్యులు మిరియాల శిరీష దేవితో కలసి మంగళవారం నాడు కలెక్టర్ సందర్శించారు.బాధితులకు ప్రభుత్వం మంజూరు చేసిన 3 వేల నగదును,25 కేజీల ఉచిత బియ్యాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వరద బాధితులు తమను ముంపు గ్రామం కింద పరిగణించి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అందించాలని ఎమ్మెల్యే శిరీష దేవి కి విజ్ఞప్తి చేశారు. ఆమె మాట్లాడుతూ మీ సమస్యలను దగ్గరుండి చూశానని మీ త్యాగాన్ని వెలకట్టలేమని, ఏ ఒక్కరూ నష్ట పోకుండా ప్రతి ఒక్క నిర్వాసితునికి పరిహారం అందిస్తామని,ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తామని తెలిపారు.రేషన్ కార్డుతో సంబంధం లేకుండా బాధితులందరినీ ఆదుకుంటామని ఆందోళన చెందవద్దని ఆమె అన్నారు. అనంతరం కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ధైర్యంగా ఉండండి ఏ ఒక్కరూ అధైర్య పడవద్దని మీకు అండగా మేమున్నామని బాధితులకు భరోసా కల్పించారు. పోలవరం ప్రాజెక్టు వల్ల కొంత సమస్య ఉన్నప్పటికీ,వరదల సమయంలో ప్రభుత్వ యంత్రాంగమంతా ఇక్కడే ఉండి సేవలు అందిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ప్రస్తుత ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయడానికి అన్ని విధాల సిద్ధంగా ఉందని,అర్హత ఉన్న ప్రతి ఒక్కరిని గుర్తించి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద గృహ నిర్మాణాలు పూర్తి చేసి వారిని వీలైనంత త్వరగా పంపించే ఏర్పాట్లు ప్రభుత్వం చేపట్టిందని అన్నారు.

-4 లో

# హాజరు కాని అధికారుల నుంచి వివరణ కోరుతున్నా -ఎంపీడీవో.

**రంగం పేట,పెన్ పవర్,జూలై 30:** ప్రజా ఫిర్యాదుల వేదికకు హాజరుకాని మండల స్థాయి అధికారుల నుంచి వివరణ కోరుతున్నట్లు ఇన్చార్జి ఎంపిడిఓ వెంకటరత్నం తెలిపారు .ప్రజా ఫిర్యాదుల వేదికకు అధికారులు ఎక్కడా అంటూ "పెన్ పవర్ "లో వచ్చిన వార్తకు ఆయన స్పందించారు. హాజరు కాని అధికారుల నుంచి వ్యక్తిగత వివరణ కోరామని వారి వివరణ లు ఉన్నతాధికారులకు నివేదిక గా అందిస్తామని తెలిపారు.

# రైతు గోడు ప్రభుత్వం పట్టించుకోదా?



● పంట మునిగి పది రోజులైనా పట్టించుకోని ప్రభుత్వాధికారగణం.

**ఆలమూరు, పెన్ పవర్, జూలై 30:** ఇటీవల కురిసిన బారీ వర్షాలకు మండలంలోని పినపళ్లలో పంట భూములు తీవ్రంగా దెబ్బతిన్నాయి. దీనికి తోడు స్థానిక పేపరు మిల్లులోంచి వెలువడిన వ్యర్థాల వల్ల వరినాట్లు రంగుమారి వాడిపోయి సాగుకు పనికి రాకుండా పొయాయి. ఇప్పటికే స్థానిక పేపరు మిల్లు యాజమాన్యం ప్రజా ప్రతినిధులు

-4 లో

# విజయ్ కుమార్ (మృతుడు) కుటుంబానికి చెక్కును అందించిన కలెక్టర్, ఎమ్మెల్యే గిడ్డి.

**పి. గన్నవరం /అమలాపురం, పెన్ పవర్: జూలై 30:** ఈనెల 28వ తేదీ ఆదివారం మధ్యాహ్నం గోదావరి వరద సహాయక చర్యలో భాగంగా ముంపు బాధితులకు త్రాగునీరు సరఫరా చేస్తున్న బోటు ప్రమాదవ శాత్తు ఉడిమూడి లంక వద్ద బోల్తా పడ్డ ప్రమాదంలో గల్లంతైన చదలవాడ విజయ్ కృష్ణ మృతదేహన్ని గన్నవరం అక్విడెట్ వద్ద మంగళవారం ఉదయంజాతీయ విపత్తుల స్పందన సంస్థ బృందం గాలిం పు చర్యలలో భాగంగా గుర్తించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబు నాయుడు ప్రకటించిన రూ 5 లక్షల ఎక్స్ గ్రేషియా నిధుల చెక్కును మంగళవారం జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్, స్థానిక శాసనస భ్యులు గిడ్డి సత్యనారాయణలు మృతిచెందిన చదలవాడ విజయ్ కృష్ణ స్వగృహము నందు వారి కుటుంబ సభ్యులకు అంద జేశారు. ఈ కార్యక్ర మంలో స్థానిక తహసిల్దార్ షేక్ హుస్సేన్ స్థానిక ప్రజాప్రతి నిధులు తదితరులు పాల్గొన్నారు





# వరద బాధిత కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటాం: రాష్ట్ర మంత్రి నిమ్మల

**పోడూరు, పెన్ పవర్, జూలై -30:** వరద బాధితులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని ఎవరు అధైర్య పడనవసరం లేదని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు భరోసా ఇచ్చారు.యలమంచిలి మండలం బాడవ గ్రామాన్ని వరద నీరు దిగ్బంధం చేయడంతో ఆరు కిలోమీటర్లు ట్రాక్టరుపై ప్రయాణం చేస్తూ వరద నీటిలోనే తిరిగారు. వరద బాధితులను పరామర్శించి కష్టాలను అడిగి తెలుసుకున్నారు. వరద బాధితులకు ప్రభుత్వ సాయంగా 25 కేజీల బియ్యం, నిత్యవసర సరుకులు, కాయకూరలను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించినట్టుగా కృష్ణమ్మ తల్లి కూడా ఆశీర్వదించడంతో

-4 లో

# చెత్తను డిస్పోజల్ చేసే ప్రణాళిక రూపొందించాలి .
## మున్సిపల్ కమిషనర్లను ఆదేశించిన. కలెక్టర్



**అమలాపురం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్ జూలై 30:** పురపాలక సంఘాలలో డంపింగ్ యార్డులలో చెత్తను ఏ రకంగా డిస్పోజల్ చేయాలనే దానిపై జిల్లా మొత్తం ఒక కార్యాచరణ ప్రణాళికలు రూపొం దించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ వారి ఛాంబర్ నందు జిల్లా గ్రామపం చాయతీల అధికారులు పురపాలక సంఘాల కమిషనర్లు టౌన్ ప్లానింగ్, శాని టేషన్ అధికారులతో అధికా రులతో సమావేశం నిర్వహించి 15 ఆర్థిక సంఘం నిధులు అమృత్ 2.0 నిధులు వినియోగం, చెత్త చెదారాల రీసైక్లింగ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ పురపాలక సంఘాల లోని అన్ని వార్డులకు సమృద్ధిగా త్రాగునీటి సరఫరా అంశాల పురోగతిపై సమీక్షించారు. తొలుతగా పుర పాలక సంఘ కార్యకలాపాలం

-4 లో

# విద్యాభివృద్ధికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పెద్దపీట: మంత్రి నిమ్మల

- యువత ఉన్నత విద్యతోనే దేశ ప్రగతి

**పోడూరు, పెన్ పవర్, జూలై-30:** విద్యాభివృద్ధికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పెద్దపేట వేస్తుందని రాష్ట్ర చలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ఏయస్ యన్ యం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మీడియట్ విద్యార్థిని, విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు, రాత పుస్తకాలు ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తనయుడు నారా లోకేష్ విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టి, విద్యాశాఖను ప్రక్షాళన చేసే దిశగా పనిచేస్తున్నారన్నారు. కార్పోరేటుకు ధీటుగా ప్రభుత్వ కళాశాలలు, పాఠశాలలు తీర్చిదిద్దుటకు అన్ని చర్యలు తీసుకుంటున్నారన్నారు. అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి గొప్ప స్వాతంత్ర సమరయోధులు, దాతృత్వం కలిగిన వ్యక్తి అని, నేను అధ్యాపకుడిగా పని చేశానని, కళాశాలలో ఉచిత పుస్తకాలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. అటువంటి మహోన్నత వ్యక్తి కళాశాలలో చదువుకున్న విద్యార్థిని, విద్యార్థులు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో గంజాయి, మత్తు పదార్థాలను ప్రోత్సహించి యువత భవిష్యత్తును నిర్వీర్యం చేశారన్నారు. అటువంటి గంజాయి, మత్తు పదార్థాలుపై ఎన్డీఏ ప్రభుత్వం ఉక్కుపాదం మోపిందన్నారు. కళాశాలలో ఉచిత పుస్తకాలు, నోటు పుస్తకాలు పంపిణీ చేయడం ఇదే తొలిసారి అని, విద్యా శాఖ మంత్రి తీసుకున్న గొప్ప నిర్ణయం ఎందరో విద్యార్థుల ఉన్నత విచ్చుకు దోహదపడుతుందన్నారు. ఉన్నత విద్యను సాధించి ఉన్నత విద్యను సాధించి ఉజ్వల భవిష్యత్తు వైపు యువత అడుగులు వేయాలన్నారు. డాక్టరు బి.ఆర్. అంబేద్కర్ విద్యాభ్యాసానికి ఎంత కష్టపడ్డారు అన్నారు. డాక్టరు అబ్దుల్ కలామ్ చదువుకోడానికి డబ్బులు లేక పేపర్ బాయ్ గా శ్రమించి, దేశానికి మంచి శాస్త్రవేత్తగా రాష్ట్రపతిగా దేశానికి సేవలందించారన్నారు.



గత ప్రభుత్వంలో పథకాలకు వారి స్వంత పేర్లు పెట్టుకున్నారని, మన ప్రజా ప్రభుత్వంలో పథకాలకు దేశ నాయకులు, రాష్ట్రంలో మంచి సేవలు చేసిన మహనీయులు పేర్లు పెట్టుచున్నామన్నారు. పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకానికి శ్రీమతి డొక్కా సీతమ్మ గారి పేరు, కళాశాలలో ఉచిత పుస్తకాలు పంపిణీ డాక్టరు సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరు పెట్టామని, ఈ మహనీయుడు ఒక ఉపాధ్యాయుడని, దేశానికి రాష్ట్రపతి చేశారని తెలిపారు. ఒకప్పుడు ఇంజనీరు చదువులకు ఇతర రాష్ట్రాలకు వెళ్ళి లక్షలు పోసి చదువుకునే వాళ్ళమని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో 300 లకు పైగా ఇంజనీరింగు కళాశాలలు ఏర్పాటు చేశారన్నారు. ఒకప్పుడు సాఫ్ట్వేర్ బెంగళూరు, చెన్నై లు ఉండేవని, హైదరాబాదు, సైదరాబాదు సాఫ్ట్వేర్లకు చిరునామాగా చంద్రబాబు మార్చారని మంత్రి అన్నారు. ఇప్పుడు ఏ గ్రామంలో చూసినా సుమారు 30 మంది సాఫ్ట్వేర్లు ఉన్నారని, దేశ,విదేశాలలో లక్షలాది రూపాయలు జీతాలు తీసుకుంటున్నారని ఇది మన చంద్రబాబునాయుడు చేసిన ఘనత అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వి.కె. మల్లేశ్వర రావు, సర్వశిక్షా అభియాన్ ఏఇ వి. వేంకటేశ్వర రావు, నాయకులు పెచ్చేట్టి బాబు, మహ్మద్ జానీ, ఉన్నమట్ల కపర్ధి, ధనాని సూర్య ప్రకాష్, జక్కంపూడి కుమార్, పీతల శ్రీనివాస్, బోణం చినబాబు, బొక్కా రమాకాంత్,కొల్లి కొండ ప్రసాదు,అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు, కళాశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పంటలతో పాటు పాడిపై దృష్టి సారించాలి: ఎమ్మెల్యే పితాని

- పండితవిల్లూరులో పాడిరైతులు ఎక్కువ ఉండడం అభినందనీయం



**పోడూరు, పెన్ పవర్, జులై -30:** పంటలతోపాటు పాడిపట్ల రైతులు దృష్టి సారించాలని ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ సూచించారు. పోడూరు మండలం పండితవిల్లూరులో మంగళవారం రాష్ట్రీయ గోకుల్ మిషన్ పశుగణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ చికిత్స శిబిరాన్ని ప్రారంభించి సర్పంచి ఇళ్ల లక్ష్మి చంద్రిక అధ్యక్షతన ఏర్పాటు చేసిన బహిరంగ సభలోఆయన మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయంతో పాటు రైతులు పోషణకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన స్పష్టం చేశారు. పశు పోషణాభివృద్ధికి ప్రభుత్వం పలు పథకాలను అమలు చేస్తుందని రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పాడి రైతులు ఆసక్తి చూపడం లేదని, పాడిపంటలు సమృద్ధిగా ఉండాలంటే పశు సంపద ద్వారా అదనపు ఆదాయం వస్తుందని అన్నారు. అత్యాధునిక టెక్నాలజీ ద్వారా ఉచిత గర్భకోశ చికిత్స అందించి పశువులకు పశు సంపదను పోవచ్చునని రైతులకు చూపించారు. పశువుల్లో వచ్చే తెగుళ్లు పై పశు వైద్యులు సూచనలు సలహాలను పాడి రైతులకు ఎప్పటికప్పుడు అందించాలని ఆదేశించారు. పండితువిల్లూరులో ఆడి రైతులు ఎక్కువగా ఉండడం అభినందనీయమని పేర్కొన్నారు. రైతులను అన్ని వ్యవస్థలు లూటీ చేస్తున్నాయని మండిపడ్డారు. ధాన్యం అమ్మకాలలోనూ కొనుగోలులోను రైతులను మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసి సొమ్ము సకాలంలో చెల్లించకపోవడంతో రైతులు అనేక ఆర్థిక ఇబ్బందులు పడ్డారని స్పష్టం చేశారు. ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతుల సమస్యలను దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి చంద్రబాబు నాబార్డ్ నుంచి 1000 కోట్ల రూపాయలు రుణం తీసుకుని రైతులు ఖాతాలో ధాన్యం సొమ్మును జమ చేశారని గుర్తు చేశారు. మరో 10 రోజుల్లో మిగిలిన 600 కోట్ల రూపాయలు బ్యాంకు ఖాతాలో జమవుతాయని అధైర్యపడవద్దని ధైర్యాన్ని రైతుల్లో నింపారు. పోడూరు మండలంలో 50 గృహాలు కనీసం రూపాయి కూడా బిల్లు చెల్లించలేదని వాటన్నిటినీ కొత్త స్కీములో పెట్టి వారికి గృహ నిర్మాణ బిల్లులు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ ఏడిఏ జీకే జాన్సన్.,కేశవ రెడ్డి, జడ్పిటిసి గుంటూరు పెద్దిరాజు మాజీ జెడ్పిటిసి బొక్క నాగేశ్వరరావు, రైతు సంఘం నాయకులు బుల్లి రాజు, టిడిపి నాయకులు గణపతి నీటి రాంబాబు పాడి రైతులు టిడిపి జనసేన బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# వైద్యుల సేవలో అభినందనీయం: ఎమ్మెల్యే పితాని

వైద్యుల పక్షాన సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తా



**పోడూరు, పెన్ పవర్, జులై -30:** వైద్యుల సేవలు అభినందనీయమని ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు.

జీవో నెంబర్ 85 పునరాలోచన చేయాలని కోరుతూ ఎమ్మెల్యే పితాని సత్యనారాయణకు వైద్యుల బృందం కొమ్ము చిక్కాలలోని ఆయన పార్టీ కార్యాలయంలో మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఏపీ రాష్ట్ర వైద్యుల సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యుల పీజీ ప్రవేశం కొరకు తెచ్చిన ఇన్సర్విస్ కోటాను తగ్గిస్తూ విడుదల చేసిన జీవో 85 గురించి ప్రభుత్వం పునరాలోచన చేయాలని డాక్టర్ లావణ్య కోరారు. జీవో నెంబర్ 85 వెనక్కి తీసుకుని ఇన్ సర్వీస్ కోటాను పాత విధానంలో ఉంచాలని. ఎమ్మెల్యేను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పితాని మాట్లాడుతూ వైద్యుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. గ్రామాల్లో వైద్యులు చేస్తున్న సేవలను కొనియాడారు. వైద్యుల పక్షాన ఉంటానాని హామీ ఇచ్చారు..ఆచంట నియోజకవర్గ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పావని, డాక్టర్ లావణ్య, డాక్టర్ సత్యవతి డాక్టర్ ప్రదీప్, డాక్టర్ సుప్రజా, డాక్టర్ షబీర్, డాక్టర్ ఉమా శంకర్ తదితరులు పాల్గొన్నారు..

# మీ సమస్యలను పరిష్కరిస్తా



**-జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్**

**కూనవరం,పెన్ పవర్,జులై 30.** వరద బాధితుల సమస్యలను తెలుసుకోవాలని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ మండలంలో పర్యటించారు. పెదర్కూర్ గ్రామంలోని వరద బాధితులకు ప్రతి ఒక్కరికి వరద సహాయం అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కూనవరం వైస్ ఎంపీపీ పెంటయ్య, స్థానిక ప్రజాప్రతినిధులు కూనవరం మండలంలోని ఆర్ వై గూడెం నుండి చింతూరు మండలం తుమ్మల గ్రామ వరకు 4 కిలోమీటర్లు రోడ్డు ఏర్పాటు చేయాలని తద్వారా 25 గ్రామాల ప్రజలకు లబ్ధి చేకూరుతుందని,భీమవరం నుండి ఆర్ వై గూడెం వరకు మూడు కిలోమీటర్లకు ఆర్ అండ్ బి రహదారి ఏర్పాటు చేయాలని,చింతూరు మండలం సర్వేల సబ్ స్టేషన్ నుండి చిన్నా ఆర్కూర్ గ్రామానికి సింగిల్ పేస్ కరెంట్ ఏర్పాటు చేయాలని కోరారు. చింతూరు మండలం మామిళ్ళగూడెం నుండి కరెంటు లైన్ కలపాలని,చిన్నా అర్కూర్ నుండి బొదునూరు వరకు 4 కిలో మీటర్ల వరకు రహదారి ఏర్పాటు చేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ స్పందిస్తూ చిన్నాఆర్కూరు నుండి బొదునూరు వరకు రహదారి నిర్మాణం పనులు జరుగుతున్నాయని, వారం రోజుల్లో పూర్తవుతాయని స్పష్టం చేశారు. మిగిలిన సమస్యలపై సాధ్యాసధ్యాలు పరిశీలించి నివేదిక అందించాలని చింతూరు పిఒ కావూరి చైతన్య ను ఆదేశించారు. అదేవిధంగా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అమలుకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతూరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి కావూరి చైతన్య,చింతూరు ఏ ఎస్ పి రాహుల్ మీనా తదితరులు పాల్గొన్నారు.

# ముంపు నివారణ శాశ్వత పరిష్కారానికి ఆలోచన

- 3 పేజి తరువాయి

ఈ పర్యటనలో డిఆర్ఓ జె.ఉదయ భాస్కరరావు, తాడేపల్లిగూడెం ఇన్చార్జి ఆర్డిఓ, కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.శివన్నారాయణరెడ్డి,
జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్. వెంకటేశ్వరరావు, ఏ.డి.ఎ మురళీకృష్ణ, తాహాసిల్దార్ బి.మురళీకృష్ణ, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధిత కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటాం: రాష్ట్ర మంత్రి నిమ్మల

- 3 పేజి తరువాయి

శ్రీశైలం తో సహా ప్రాజెక్టులన్ని నిండుతున్నాయని మంత్రి తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్టు ద్వారా పోతిరెడ్డిపాడు నుండి ప్రతిరోజు అవసరమైన నీరును రాయలసీమకు అందిస్తున్నామని తెలిపారు. హంద్రి నీవా ద్వారా నీరు విడుదల చేయమని ఆదేశించిన నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకుంటామని మంత్రి అన్నారు. రాష్ట్రాన్ని అన్ని విధాలా సర్వనాశనం చేసిన జగన్ కు రాష్ట్రంలో తిరిగే అర్హత లేదన్నారు. జగన్ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టరని విమర్శించారు. నిధులు ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమానికి లోటు రాకుండా ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని ముందుకు తీసుకు వెళ్ళుతున్నారాని అన్నారు. ఈ కార్యక్రమంలో నరసాపురం నియోజక వర్గ ఇంచ్చార్చి పొత్తూరి రామరాజు,మండల వరద సహాయక ప్రత్యేక అధికారి బి.వెంకట రమణ, తహాశీల్దారు సి.హెచ్.విజయశ్రీ, మండల వివిధ శాఖల అధికారులు, గ్రామ సర్పంచి రాయి విజయ వెంకట దుర్గ, యంపిటిసి సభ్యులు ఇంటి బాబూ రావు, రాయి సత్యనారాయణ, రాయి శ్రీను, ఇనుకొండ శ్రీనివాస్, ఇనుకొండ శివ, మేడిచర్ల ధన, కొడవటి నాగులు, కోడి విజయ భాస్కర్, పీతల శ్రీనివాస్, టిడిపి, జనసేన, బిజేపి నాయకులు, రైతు నాయకులు,రైతులు, బాధిత ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# వరద ముంపు బాధితుల సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే శిరీష దేవి



- 3 పేజి తరువాయి

గత పది రోజులుగా చింతూరు లోనే మకాం వేసి మీ సమస్యలను దగ్గరుండి చూస్తున్నానని ప్రతి సమస్యను పరిష్కరిస్తానని అన్నారు.
ఈ కార్యక్రమంలో ముంపు మండలాల నోడల్ అధికారులు సూరజ్ గనోరే,కావూరి చైతన్య,చింతూరు ఏ ఎస్ పి రాహుల్ మీనా,రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం,పలువురు జిల్లా అధికారులు,డివిజనల్ అధికారులు,స్థానిక సర్పంచ్ హేమంత్,వైస్ ఎంపీపీ బండారు సాంబశివరావు,టిడిపి మండల అధ్యక్షులు ప్రకాష్ రావు,గడ్డిపాటి ప్రసాద్, చేలికాని ఉమా,మండల తహసీల్దార్ మురళీకృష్ణ,ఎంపిడిఓ,ఎస్ఐ కె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు కాజులూరులో జిల్లాకలెక్టర్ పర్యటన




**కాజులూరు,పెన్పవర్,జూలై30:** కాకినాడ జిల్లా కలెక్టర్ సగిలి షాన్ మోహన్ బుధవారం తాళ్లరేవు,కాజులూరు మండలాల్లోని పలు గ్రామాలను సందర్శించనున్నారు. ముందుగా తాళ్లరేవు మండలంలోని చొల్లంగి గ్రామంలోని ఏపీ సోసల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ గాల్స్ స్కూల్ను ఉదయం 11 గంటకు సందర్శించనున్నారు. రామన్నపాలెం అంగన్వాడీ సెంటర్, రామన్నపాలెం కమ్యూనిటీ హెల్త్ సెంటర్, తాళ్లరేవు పీహెచ్సీ,జిల్లా పరిషత్ హైస్కూల్, పి.మల్లవరం,లను సందర్శించనున్నారు. అనంతరం యానం మీదుగా మధ్యాహ్నం 2గంటలకు కాజులూరు జిల్లా పరిషత్ హైస్కూల్లోని నాడు - నేడు పనులను పరిశీలించనున్నారు. చేదువాడ అంగన్వాడీ సెంటర్,బంధనూడి ఓహెచ్ఎస్ ట్యాంక్,గొల్లపాలెం పీహెచ్సీలను కలెక్టర్ సందర్శించనున్నట్లు అధికారులు తెలిపారు. జిల్లా కలెక్టర్ తోపాటు ఆయా శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులు,హాజరు కానున్నారు.

# చెత్తను డిస్పోజల్ చేసే ప్రణాళిక రూపొందించాలి . మున్సిపల్ కమిషనర్లను ఆదేశించిన. కలెక్టర్

- 3 పేజి తరువాయి

నిధులు కేటాయింపు వినియోగం పై పురపాలక సంఘ కమిషనర్లు రూపొందించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ను జిల్లా కలెక్టర్ తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ గ్రాంట్ల కింద పురపాలక సంఘాలకు విడుదలవుతున్న నిధులను ప్రాధాన్యత కార్యక్రమాలకు వెచ్చి స్తూ పురజనులకు పుష్కలంగా త్రాగునీరు అందించిన తో పాటుగా పురపాలక సంఘాలు ప్రగతి పదంలో నడిచే విధంగా కృషి చేయాలన్నారు. అదేవిధంగా పురపాలక సంఘాలలో సేకరిస్తున్న చెత్తాచెదారాలను డంపింగ్ యార్డ్ లకు తరలించి డంపింగ్ యార్డ్ లోనే సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్రక్రియ నిర్వహణ కొరకు జిల్లా మొత్తం ఒక కార్యాచరణ ప్రణాళికను రూపొందిం చాలని సూచించారు. పారిశుద్ధ్య చర్యల్లో భాగంగా చెత్తాచెదారాలను ఏ రకంగా డిస్పోజల్ చేయాలి ప్లాస్టిక్లును ఏ విధంగా డిస్పోజల్ చేయాలన్న అన్న అంశాలపై అధి కారులతో చర్చించారు. అదేవిధంగా వీధి కుక్కల సంచారాన్ని పురపాలక సంఘాలలో పూర్తిగా నిర్మూలిం చాలని ఆదేశించారు. అలాగే రాత్రి



సమయాలలో ఆవులు రోడ్లపై సంచరించడం వల్ల రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని వీటి సంచారాన్ని కూడా పూర్తిగా నిలువరించాలన్నారు ఈ కార్యక్రమంలో పురపాలక సంఘ కమిషనర్లు ఎస్ మనోహర్, టి వెంకటరామిరెడ్డి డిపిఓ డి రాంబాబు వివిధ పురపాలక సంఘాల టౌన్ ప్లానింగ్ శానిటేషన్ అధికారులు పాల్గొన్నారు.

# రైతు గోడు ప్రభుత్వం పట్టించుకోదా?

- 3 పేజి తరువాయి

సూచనల మేరకు నష్టపోయిన 52 ఎకరాలకు సంబంధించి కొద్ది మేర పరిహారం అందించేందుకు ముందుకు వచ్చినా వ్యవసాయశాఖ పట్టించుకోకపోవడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి, పంట భూములు మండపేట రెవెన్యూ పరిధిలో ఉండగా రైతులు మాత్రం గ్రామానికి చెందిన వారే ఉన్నారు. దీంతో ప్రతి విషయానికి మండపేట వ్యవసాయ కార్యాలయానికి వెళ్లి పరిస్థితులను వివరించవలసినా ఇప్పటివరకూ అధికారులు తమ పొలాలను సందర్శించలేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. దెబ్బతిన్న వరి పంట మళ్లీ సాగు చేసుకోవలసిన పరిస్థితి ఉత్పన్నమైనందున సత్వరమే మండపేట వ్యవసాయశాఖ సత్వరం స్పందించి కనీసం విత్తనాలను అయినా రాయితీపై అందించాలని ప్రజలు కోరుతున్నారు.

**విత్తనాల రాయితీకి కృషి చేస్తా.**

పినపళ్లలో దెబ్బతిన్న వరి పొలాల్లో సాగు చేపట్టే అవకాశం ఉంటే సంబంధిత రైతులకు స్వల్పకాలంలో పంట చేతికొచ్చే వంగడాల విత్తనాలను రాయితీపై అందించేందుకు తమ వంతు కృషి చేస్తానని ఆలమూరు ఏడీఏ కె.నాగేశ్వరరావు అన్నారు. ఇప్పటికే దెబ్బతిన్న పంట తీవ్రతపై అంచనా వేసి వివరాలను అందచేయాలని మండపేటకు చెందిన అధికారులను ఆదేశాలిచ్చామన్నారు.

# డాక్టర్ చుండ్రు వీర్రాజు చౌదరికి సన్మానం



**కాజులూరు,పెన్పవర్,జూలై30:** మండల పరిధిలోని గొల్లపాలెం గ్రామానికి చెందిన చుండ్రు వీర్రాజు చౌదరి ఇటీవల గౌరవ డాక్టరేట్ పొందిన సందర్భంగా వీర్రాజు చౌదరిని ఆయన స్వగృహంలో మంగళవారం మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ గుత్తుల బుల్లిరాజు ఆయన్ని శాలువాతో సన్మానించి ,శుభాకాంక్షలు తెలియజేశారు. వారితోపాటు బంధనపూడి గ్రామానికి చెందిన సలాది సాయిబాబు, ఎం.వాడపల్లి తదితరులు చౌదరికి శుభాకాంక్షలు తెలిపారు.

# ఈ సంవత్సరం ముగిసేలోపు సిసి రోడ్లు, డ్రైన్ల పనులు పూర్తి చేస్తాం

- జగ్గంపేట ఎమ్మెల్యే నెహ్రూ



**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 30 :** గత వైసిపి ప్రభుత్వం అసమర్ధ పాలన వల్ల ఉపాధి హామీకి సంబంధించి రూ.2000 కోట్లు మెటీరియల్ కాంపోనెంట్ నిధులు ప్రస్తుత ప్రభుత్వానికి కలిసి వచ్చాయని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. మంగళవారం జగ్గంపేట టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ ఉపాధి హామీ నిధులు ఇతర రాష్ట్రాలతో పోల్చుకుంటే గత వైసిపి పాలనలో తప్ప ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బాగా వినియోగించుకుందన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 60 రోజుల్లోపు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఉపాధి హామీ పథకం పై రివ్యూ చేసి ఈ నిధులను బయటకు తీసుకువచ్చారన్నారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలకు పంచగా వచ్చే నిధులతో జగ్గంపేట నియోజకవర్గంలో అవసరమైన ప్రతి చోట సిమెంట్ రోడ్లు, డ్రైన్లు నిర్మిస్తామన్నారు. మొదటి దశగా జగ్గంపేట, గోకవరం పంచాయతీల్లో పనులు మొదలు పెడతామన్నారు. సెప్టెంబర్ నెలాఖరుకు పనులు మొదలుపెట్టి ఈ సంవత్సరంలోగా పనులన్నీ పూర్తి చేస్తామన్నారు. అవసరమైన చోట గజం కూడా ఉంచకుండా రోడ్లు నిర్మిస్తామని త్వరగా ఎస్టిమేట్లు తయారు చేయాలన్నారు. అవసరానికి మించి నిధులు దుర్వినియోగం చేయరాదన్నారు. పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణ తేజ సైతం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి అడుగులు వేస్తున్నారన్నారు. త్వరగా ఎస్టిమేషన్లు వేసి అందజేస్తే జగ్గంపేట నియోజకవర్గానికి భారీగా నిధులు తెచ్చుకుని అభివృద్ధి పరుచుకోవచ్చని ఎమ్మెల్యే నెహ్రూ పేర్కొన్నారు. ఈ సమావేశంలో మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, కమ్మల వెంకటేశ్వరరావు, పొట్రు కృష్ణ, కొల్లు రామకృష్ణ, కమ్మిల దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

# దివ్యాంగుల ఉపకరణాల మంజూరు గుర్తింపు శిబిరము



**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 30 :** కాకినాడ జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ఏఎల్ఐఎంసిఓ సంస్థ సహకారంతో జగ్గంపేట నియోజకవర్గంలో శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో విభిన్న ప్రతిభావంతులకు ఆగస్టు 3న జగ్గంపేట ఎంపీడీవో కార్యాలయం వద్ద గుర్తింపు శిబిరం నిర్వహిస్తారు. మూడు చక్రాల సైకిల్, వీల్ చైర్, చంక కర్రలు, కృత్రిమ కాళ్లు, కాలిపర్స్, రోలేటర్స్, చెవి మిషన్లు, వాకింగ్ స్టిక్స్, మానసిక ప్రతిభావంతుల పిల్లలకు ఎం ఎస్ ఈ ఈ కిట్స్, లెప్రసీ సోకినవారికి ఏ డి ఎల్ కిట్స్, సిపి చైర్ బ్యాటరీ ఆపరేటేడ్ మూడు చక్రాల సైకిల్ కోసం సదరము ధ్రువీకరణ పత్రము, రేషన్ కార్డు, ఆధార్ కార్డు, యు డి ఐ డి కార్డు తీసుకురావాలన్నారు. మోటార్ సైకిల్ మినహా అన్ని ఉపకరణములకు కనీసం 40 శాతం వైకల్యం తప్పనిసరి. బ్యాటరీ ఆపరేటర్ ట్రై సైకిల్ పొందడానికి 80% శారీరిక వికలాంగత్వం ఉండాలని చేతులు బాగుండి కాళ్లు వికలాంగత్వం కలిగి ఉన్న దివ్యాంగులు మాత్రమే మోటార్ సైకిల్ ఇస్తారన్నారు. లబ్ధిదారుడు గత మూడు సంవత్సరాలలో ఈ ఉపకరణములు తీసుకున్నవారు అర్హులు కారన్నారు. అర్హులైన దివ్యాంగులంతా ఈ శిబిరాన్ని సద్వినియోగపరచుకోవాలి.

# ఆపన్నబ్రాహ్మణ సేవాసంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అయ్యప్ప



**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 30 :** ఆపన్నబ్రాహ్మణ సేవాసంఘ సమాఖ్య (ఏపీబీఎస్ ఎస్ఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా జగ్గంపేట గ్రామ పురోహితులు, గురుస్వామి, జ్యోతిష్యసిద్ధాంతి మామిళ్లపల్లి అయ్యప్ప నాలుగోసారి ఎన్నికయ్యారు. మంగళవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. విజయవాడలోని కౌతా వారి భవనంలో జరిగిన రాష్ట్రవ్యాప్త సమాఖ్య ముఖ్య సభ్యుల సమక్షంలో 2024-26 సంవత్సరానికి గాను నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగిందన్నారు. అర్చకులపై, పురోహితుల పై గత ప్రభుత్వ హయాంలో జరిగిన దాడులపై స్పందించిన తీరు, వారికి న్యాయం చేసే విధంగా చేసిన కృషిని గుర్తించి రాష్ట్ర కమిటీ ఈ సారి కూడా తనను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా ఎన్నుకుందన్నారు. ప్రధాన విభాగానికి రాష్ట్ర అధ్యక్షులుగా జ్వాలాపురం శ్రీకాంత్ (అనంతపురం), ప్రధాన కార్యదర్శి గా బి ఎస్ గురుమూర్తి(మడకశిర), కోశాధికారిగా కౌతా సంస్థల ప్రతినిధి సుబ్బారావు (విజయవాడ), రాష్ట్ర అర్చక పురోహిత విభాగానికి అధ్యక్షునిగా కలసపాటి లక్ష్మి నారాయణ (కాణిపాకం), మహిళా విభాగం అధ్యక్షురాలిగా కౌసల్య, ఎన్నికైనట్లు అయ్యప్ప తెలిపారు.

# రాయితీపై రాగులు పంపిణీ

**గండేపల్లి, పెన్ పవర్, జూలై 30:** గండేపల్లి మండలం తాళ్ళూరు గ్రామంలో మంగళవారం మండల వ్యవసాయ అధికారి సద్గురుమూర్తి 50 శాతం రాయితీ పై రాగులు పంపిణీ గ్రామ సర్పంచ్ శీలామంతుల వీరబాబు, ఉప-సర్పంచ్ పయిన్ని వెంకటేశ్వరరావు, గ్రామ తెదేపా అధ్యక్షులు కొంద్రు అప్పలరాజు సమక్షంలో చేసారు. ఈసంధర్భంగా ఏవో మాట్లాడుతూ చిరుధాన్యాలు సాగును ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టు ఈ విత్తనాలు అందించడం జరుగుతుంది అని కావున రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన వెంట విఏఏ ప్రుధ్వి, రైతులు రాఘవ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి.





- ఆలమూరు మండల సర్వసభ్య సమావేశంలో శాసనసభ్యులు బండారు ఆదేశం.

**ఆలమూరు, పెన్ పవర్, జూలై 30:** మండలంలో పెండింగ్లో ఉన్న నాడు - నేడు,జల్జీవన్ మిషన్ తదితర అభివృద్ధి కార్యక్రమాలను స్థానిక నాయకులతో సమన్వయం చేసుకుంటూ అధికారులు త్వరితగతిన పూర్తి చేసేలా ప్రణాళికలు రూపొందించుకుని ముందుకు వెళ్లాలని కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు సూచించారు. మంగళవారం ఆలమూరు మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నిధుల కొరతతో ఆగిపోయిన భవన నిర్మాణాలతో పాటుగా ప్రతి పనిని పూర్తి చేయడానికి తగిన ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. జొన్నాడ- మండపేట ప్రధాన రహదారి పై ఏర్పడిన ప్రమాదకరమైన గుంతల్ని వెంటనే పూడ్చి తాత్కాలిక మరమ్మత్తులతో వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించాలని ఆర్ అండ్ బి అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. కడియం వెదురుమూడి రహదారి నిర్మాణం గురించి సైతం ప్రణాళికలు రూపొందించాలన్నారు. అధికారులు గ్రామ సర్పంచులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళితే అనేక సమస్యలు పరిష్కారం అవుతాయని సూచించారు. వర్షాల వల్ల వ్యాధులు వ్యాపించే అవకాశం ఉంది గనుక పారిశుధ్య నిర్వహణలో పంచాయతీలు శ్రద్ధ వహించాలని తెలిపారు. వ్యాధుల నియంత్రణలో పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యతను పంచాయితీ అధికారులతో కలిసి వైద్యారోగ్య శాఖ సైతం గ్రామాల్లో విస్తృత ప్రచారాన్ని నిర్వహించాలని అన్నారు. ఎమ్మెల్యేగా భారీ విజయం సాధించిన తరువాత తొలిసారిగా మండల సర్వసభ్య సమావేశానికి హాజరైన శాసనసభ్యులు బండారు సత్యానందరావును మండల ప్రజాప్రతినిధులు ఘనంగా సత్కరించారు. శాసనసభ్యునిగా 57 గ్రామాల్లో ఏ గ్రామంలో అభివృద్ధి కార్యక్రమం జరిగినా తనకు సంతోషమేనని అందుకు తగిన సహకారం, తోడ్పాటు అందిస్తానని స్థానిక ప్రజాప్రతినిధులకు బండారు సత్యానందరావు భరోసా అందించారు. అందరం కలిసి అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్లి ప్రజా సంక్షేమం కోసం, సమాజాభివృద్ధి కోసం పాటుపడదామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు,జడ్పిటిసి తోరాటి సీతామహాలక్ష్మి, ఎంపీడీవో, తాసిల్దార్ వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులకు అండగా ఉంటాం.



- ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.



**ఆలమూరు, పెన్ పవర్,జూలై 30:** ప్రకృతి వైపరీత్యాలతో అన్నదాతలపై ప్రతి ఏటా కన్నెర్ర చేయడం బాధాకరమని, ప్రస్తుత వరుస తుఫాన్లు, వరదలతో రైతాంగానికి కోలుకోలేని దెబ్బ తగిలిందంటూ పంట నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటామని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు హామీ ఇచ్చారు. మండలంలోని బడుగువానిలంక, చొప్పెల్ల, మూలస్థాన అగ్రహారం, మడికి, చెముడులంక గ్రామాల లంక భూముల్లో గల పలు ఉద్యానవన, పువ్వులు, కూరగాయలు వంటి పంటలను గోదావరికి సంభవించిన వరద ముంచెత్తడంతో దెబ్బతిన్న పంట పొలాలను స్థానిక నాయకులు, సంబంధిత శాఖ అధికారులతో కలిసి మంగళవారం ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వరద ప్రభావంతో పంట నష్టపోయిన స్థానిక రైతుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పంట నష్ట వివరాలను సేకరించాలని, నష్టపోయిన ఏ రైతు కంటతడి పెట్టరాదని, అధికారులు క్షేత్రస్థాయిలోకి వెళ్లి పంట నష్ట నమోదును చేయాలని అధికారులకు ఆదేశించారు. ముఖ్యంగా ఉద్యానవన పంటలైన బొప్పాయి, జామ, కూరగాయలు, పూల తోటలు, అరటి పంటలకు వరదల వలన భారీ నష్టం ఏర్పడిందని రైతులు ఎమ్మెల్యే బండారుకు సూచించారు. ఎమ్మెల్యే వెంట ఉమ్మడి పార్టీల నాయకులు, అధికారులు ఉన్నారు.

# గ్రామాలు పరిశుభ్రంగా ఉంచడమే మా ధ్యేయం....

- సర్పంచ్ మడకం దుర్గ..



**దేవీపట్నం,పెన్ పవర్,జూలై30:** మండలంలోని చిన్న రమణయ్యపేట పంచాయితీలో శానిటేషన్ పనులు సర్పంచ్ మడకం దుర్గ, వైస్ ప్రెసిడెంట్ బుడ్డిగా శ్రీనివాస్, ఆధ్వర్యంలో నిర్వహించారు.సర్పంచ్ దుర్గ మాట్లాడుతూ వర్షాలు అధికంగా కురిసిన నేపథ్యంలో దోమలు ఎక్కువగా ఉండి, సీజనల్ వ్యాధులు రాకుండా ఉండాలని,గంగంపాలెం,దండంగి,గుబ్బలం పాలెం,సీతారం,నాగలపల్లి,బోడిగూడెం,డి రావిలంక, గ్రామాలలో శానిటేషన్ పనులను నిమిత్తం ప్రతి గ్రామంలో బ్లీచింగ్ జల్లించడం జరిగిందని, తెలియజేశారు. ప్రతి గ్రామంలో శానిటేషన్ పనులు చేయించినందుకు ప్రజా ప్రతినిధులకు, గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేసి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కోమలి ప్రసాద్ పాల్గొన్నారు.

# సమస్య పరిష్కారానికి కృషి చేస్తా



**గండేపల్లి, పెన్ పవర్, జూలై 30 :** జగ్గంపేట నియోజకవర్గం గండేపల్లి మండలం ఉప్పలపాడు గ్రామంలోని దుర్గమ్మ తల్లి గుడి దగ్గర నుంచి సబ్ స్టేషన్ వరకు డ్రైనేజ్ లేకపోవడం వల్ల వర్షం నీరు, వాడకం నీరు గ్రామంలో నీరంతా రోడ్డుమీదకు వచ్చి నిలిచిపోవడం వల్ల రోడ్డు మొత్తం బురద బురద అయ్యి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని అక్కడ ప్రజలు జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ కి విన్నవించడం జరిగింది. రమేష్ ఉప్పలపాడు గ్రామ జనసేన నాయకులు మేడిపోయిన శ్రీనుతో కలిసి ఆ రోడ్డును పరిశీలించి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని ఎంపీ ద్వారా నిధులు మంజూరు చేయించి సమస్య పరిష్కరిస్తానని మాట ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేడిపోయిన శ్రీను, మరిసే రామకృష్ణ, సూరపరెడ్డి నరేష్, సోమరాజు, ఉప్పలపాడు జనసైనికులు పాల్గొన్నారు.

# పామాయిల్ తోటల విస్తరణ మహోత్సవం

**గండేపల్లి, పెన్ పవర్, జూలై 30 :** గండేపల్లి మండలం నాయికంపల్లి గ్రామంలో ఈదుపుగంటి ఉప్పరయ్య పామాయిల్ తోటలో మంగళవారం పామాయిల్ తోటల విస్తరణ మహోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయిల్ పామ్ పంట ఆవశ్యకత , ఎరువులు యాజమాన్యం ఉద్యాన శాఖ రాయితీలు పతంజలి కంపెనీ ప్రోత్సాహకాలు గురించి రైతులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పతంజలి కంపెనీ డీజీఎం ఏఎస్ ప్రకాష్, కంపెనీ, ఉద్యాన శాఖ సిబ్బంది, డ్రిప్ కంపెనీల సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

**పెద్దాపురం, పెన్ పవర్, జూలై 30:** పెద్దాపురం మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం ఈనెల 31వ తేదీన నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమీషనర్ కె.వి.పద్మావతి ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ చైర్ పర్సన్ బొడ్డు తులసీ మంగతాయారు అధ్యక్షతన స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరుగనున్న ఈ సమావేశానికి వైస్ చైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్, కౌన్సిలర్లు హాజరవుతారని ఆమె తెలిపారు.




# అదృశ్యమైన బాలుడు



**ఆత్రేయపురం పెన్ పవర్ జూలై 30:** తొమ్మిదో తరగతి చదువుతున్న 14 సంవత్సరాల బాలుడు అదృశ్యమైన సంఘటన అంకంపాలెం గ్రామంలో చోటుచేసుకుంది. ఆత్రేయపురం మండలం అంకంపాలెం గ్రామానికి చెందిన మద్దిపాటి హేమలత భర్త శ్రీనివాస్ సంతానం మద్దిపాటి సాయి రత్నాకర్ అంకంపాలెం శివ శివానిలో పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు. ఆదివారం మద్దిలపాటి హేమలత బంధువుల వద్దకు వంట చేయడానికి వెళ్లి తిరిగి వచ్చే సరికి రాత్రి 8 గంటల సమయం అయినది, ఇంటి వద్ద తన కొడుకు లేకపోవడంతో తన భర్త శ్రీనివాస్ ఈ విషయం చెప్పగా చుట్టుపక్కల బంధువులు స్నేహితులు వద్ద వెతకగా ఆచూకీ తెలియక పోవడంతో మంగళవారం ఆత్రేయపురం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు పై కేసు నమోదు చేసి ఎస్సై ఎస్.శ్రీనివాస్ దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు.

# ఉపాధి కూలీలకు వేతన బకాయిలు చెల్లించాలి సిపిఎం డిమాండ్



**వై రామవరం, పెన్ పవర్,జూలై 30 :** మండలంలో ఉపాధి కూలీల వేతనాలను వెంటనే చెల్లించాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

మండలంలో కప్పల బంధ గ్రామానికి వంతెన నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి బి కిరణ్ మాట్లాడుతూ ఉపాధి కూలీలకు వారాల తరబడి వేతనాలను పెండింగ్ లో ఉంచుతున్నారని వెంటనే రిలీజ్ చేయాలి అన్నారు. ఉపాధి హామీ పథకంలో 250 రోజులు పని దినాలు కల్పించి,దినసరి కూలీ 600 రూపాయలు ఇవ్వాలని పారా, గుణపం పనిముట్లుకు అలవెన్స్ చెల్లించాలని, మౌలిక సదుపాయాలు కల్పించాలని, ప్లే స్లిప్పులు ఇవ్వాలనే డిమాండ్ చేశారు.ఉపాధి బకాయి వేతనాలు చెల్లించకపోతే కూలీలతో మండల కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పల్లపు వెంకట్, మండల కార్యదర్శి కే శాంతి రాజు, మండల నాయకులు మల్లికార్జున రావు పాల్గొన్నారు.

# మహిళల రక్షణ, భద్రత మిషన్ శక్తి ఉద్దేశం




**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 30 :** మహిళల రక్షణ భద్రత మిషన్ శక్తి ముఖ్య ఉద్దేశ్యమని సిడిపిఓ ఎం పూర్ణిమ అన్నారు. మిషన్ శక్తి 100 రోజులు అవగాహన కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని జై కొత్తూరు గ్రామంలో అవగాహనా సదస్సు నిర్వహించారు. మహిళలను ఆర్థికంగా శక్తి మంతులనుచేయడం, ఆర్థిక అక్షరాస్యత ,సూక్ష్మ రుణాలు ఇవ్వడం మొదలైన వాటిని మిషన్ శక్తి లో భాగంగా ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. పిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను తరిమివేయాలని, ఆపదలో ఉన్న మహిళలు, గృహహింసకు గురైన బాధిత మహిళలు, లైంగిక వేధింపులు, లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడం మొదలైన సామాజిక రుగ్మతలు పై ,చట్టపరమైన రక్షణ గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ అమ్మాజీ, మహిళలు, బాలికలు పాల్గొన్నారు.

# డ్రైన్ల మరమ్మతులు చేయాలని ది కోనసీమ రైతు సంఘాల ధర్నా..

- మద్దతు తెలిపిన ఎమ్మెల్సీ సూర్యనారాయణ .
- వెంటనే మరమ్మతులు చెపట్టాలని డిమాండ్.
- కలెక్టర్ మహేష్ కుమార్ వినతి పత్రం అందజేత.



**అమలాపురం టౌన్, పెన్ పవర్, జూలై 30:** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టరేట్ వద్ద మంగళవారం ది కోనసీమ రైతు పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ రావిరాల మహేష్ కుమార్ కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ ధర్నా కు ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణ రావు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ సూర్యనారాయణ మాట్లాడుతూ సుమారు 40 వేల ఎకరాల ఆయకట్టు ముంపు నీరు దిగే రామేశ్వరం, కూనవరం డ్రైన్ల ను మరమ్మతులు చేసి ముంపు నీరు దిగే విధంగా వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కూనవరం,రామేశ్వరం మొగల వద్ద ఏర్పడిన ఇసుక మేటలను వెంటనే తొలగించాలని, అదేవిధంగా ఆక్రమణకు గురవుతున్న కోరారు. సాగునీరు అందుబాటులో ఉన్న ఖరీఫ్ పంటకు సాగుకు దూరంగా ఉంటున్నామని రైతు నాయకులు అన్నారు. రైతు నాయకులు ఏళ్ల బ్రహ్మానందం మాట్లాడుతూ వేలాది ఎకరాల్లో పంట నష్టపోతున్న రైతాంగానికి నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా ఆక్రమణకు గురవుతున్న పర్ర భూములపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని, అక్రమ చేరువుల వలన డ్రైన్లు, పంట కాలువలు వ్యర్థాలతో ముంపునకు గురై జీవవైవిధ్యం తినే విధంగా ఉందని, అక్రమ చేరువుల పై చర్యలు తీసుకుని తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు పరిరక్షణ సమితి నాయకులు అయితాబత్తుల ఉమామహేశ్వరరావు. బీఎస్పీ నాయకులు పొలమూరి మోహన్, టిడిపి నాయకులు భవనం సత్తిబాబు, రంకీ రెడ్డి శ్రీనివాసరావు. ఆకేటి బాబులు. తదితరులు పాల్గొన్నారు..

## రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుంది.

- పేరవరంలో కౌలు రైతు కార్డుల పంపిణీ.



**ఏలేశ్వరం, పెన్ పవర్, జూలై,30:** రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని సీనియర్ నాయకుడు కర్రి సూర్యప్రకాశరావు అన్నారు. మండల పరిధిలోని పేరవరం గ్రామంలో రైతు సేవా(భరోసా) కేంద్రం వద్ద కోలు రైతు కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా వచ్చిన సూర్యప్రకాశరావు మాట్లాడుతూ రాష్ట్రంలో టిడిపి, జనసేన, బిజెపిల కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొన్నాళ్లకే రాష్ట్రంలో గొప్ప మార్పు తీసుకువచ్చారని అన్నారు. ప్రజల పక్షాన సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తూనే, రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత నిస్తుందన్నారు. ప్రతి కౌలు రైతుకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించేందుకే ముందస్తుగానే కౌలు రైతులకు గుర్తింపు కార్డులను రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ చేసే కార్యక్రమాన్ని పూనుకుందన్నారు. ప్రతి కౌలు రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ విఆర్వో షేక్ మీరా, వ్యవసాయ శాఖ కు చెందిన సింహాద్రి , కూటమి నాయకులు కర్రి సుబ్బారావు, దేగల సత్తిబాబు, మొలుగు రవికుమార్, వేమగిరి సత్యానందం, నొక్కి పవన్, చెరుకు శ్రీనివాస, బొట్ట సురేష్, వనపర్తి గంగ బాబు, చెరుకు వాసుకి కౌలు రైతులు పాల్గొన్నారు.

## విద్య ద్వారానే సమాజ అభివృద్ధి





**పెద్దాపురం, పెన్ పవర్, జూలై 30 :** విద్య ద్వారానే సమాజ అభివృద్ధి సాధిస్తుందని డివైఈవో ఎన్. వెంకటేశ్వరరావు అన్నారు. మండల పరిధిలోని కట్టమూరు గ్రామంలో గల మండల ప్రజా పరిషత్, జిల్లా పరిషత్ జిల్లా ఉన్నత పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులకు మంగళవారం స్టూడెంట్స్ కిట్లు పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సత్యవేణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డీవైఈవో మాట్లాడుతూ యువత అంతా విద్యావంతులైతే సమాజం అభివృద్ధి సాధిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్టు చెప్పారు. విద్యార్థులు చక్కగా చదువుకుని క్రమశిక్షణతో మెలగాలని, ఉన్నత విద్యను అభ్యసించి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు. పాఠశాల పరిశుభ్రతతో పాటు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన తెలిపారు. అనంతరం కూటమి నాయకులతో కలిసి విద్యార్థులకు స్టూడెంట్స్ కిట్లు పంపిణీ చేసి, మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మేడిది శ్రీనివాస్, గుత్తుల సూర్యావతి, ఏలేటి సుబ్బారావు, పెట్ల వీరభద్రరావు, చిక్కాల సాయిరాం, గరగ విజయ్ కుమార్, అడపా శివదుర్గ, మాదిరెడ్డి రామకృష్ణ, సుందరపల్లి శివ నాగరాజు, సుందరపల్లి వసంత్, బండారు చంటిబాబు, భువనాసి గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆటలలో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు



**కరప, పెన్ పవర్, జూలై 30:** పాఠశాల స్థాయినుంచి విద్యతో పాటు ఆటలలో కూడా రాణిస్తే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని కాకినాడరూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ పేర్కొన్నారు. క్రీడలతో శరీర దారుఢ్యంతో పాటు మానసికోల్లాసం కలుగు తుందన్నారు. పాఠశాలల్లో ప్రతిరోజూ డ్రిల్ పిరియడ్ ఉండేలా చూడాలని ఆయన ఉపాధ్యాయులకు సూచించారు. మండలమండలం పెద్దాపురప్పాడులోని బిరుదా సూర్యనారాయణ(ఫకీర్రావు) జెడ్పీ ఉన్నతపాఠశాలలో మంగళవారం శిక్షా సప్తాహ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. పాఠశాలలన్నింటిలో క్రీడలకు సంబంధించిన అన్ని సదుపాయాలు కల్పించి, క్రీడాసామాగ్రి అందజేస్తామన్నారు. ఈసందర్భంగా పాఠశాలనుంచి ట్రిపుల్ ఐటీకి ఎంపికైన ఆరుగురు విద్యార్థినులకు పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు బొండా చంటిబాబు, ఉపాధ్యాయులు, ఎలియన్స్ క్లబ్ ప్రతినిధుల సహకారంతో ఒక్కొక్కరికి రూ 2,500 లు వంతున నగదును ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం పాఠశాల విద్యార్థులు, స్థానిక నాయకులతో కల్పి ఎమ్మెల్యే నానాజీ సహపంక్తి భోజనం చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ బిరుదా సరస్వతి, ఎంపీటీసీ పబ్బినీడి పద్మావతి, డాక్టర్ బొండా సూర్యారావు, చప్పిడి వెంకటేశ్వరరావు, డీవై ఈఓ కె.వెంకటేశ్వరరావు, ఎంఈఓలు కె.బుల్లికృష్ణవేణి, పి.సత్యనారాయణ, హెచ్ఎం ఎస్ఎస్ఎస్ శ్రీనివాస్, పీడీ బీవీవీఎస్ ప్రసాద్, మండల బీజేపీ అధ్యక్షుడు బండారు మురళి జనసేన నాయకులు పంతం సందీప్, తూము బన్ను, భోగిరెడ్డి కొండబాబు, తుమ్మలపల్లి గోవిందరాజు, భోగిరెడ్డి గంగాధర్ , శిరంగు శ్రీనివాస రావు, పబ్బినేడి వెంకట ప్రదీప్, ఎర్రంశెట్టి ప్రసాద్, సునీల్, యాళ్ల త్రిమూర్తులు, చిట్టిబాబు, గొల్లపల్లి బుజ్జి తదితర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## డా. స్టీఫెన్ ఆనంద్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**కరప, పెన్ పవర్, జూలై 30:** స్టీఫెన్ ఆనంద్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆంధ్ర రాష్ట్రంలో వివిధ జిల్లాలలో పలు గ్రామాలు, పట్టణాలలో సరైన వైద్య సదుపాయం అందని నిరుపేద కుటుంబాలకు తమవంతు సేవలందించాలనే ముఖ్య ఉద్దేశ్యంతో పలు ఉచిత వైద్య శిబిరాలతో బాటు వివిధ స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు విరివిగా నిర్వహిస్తున్నామని ఆలిండియా క్రిస్టియన్ కౌన్సిల్ (ఎఐసిసి) కాకినాడ జిల్లా ప్రధాన కార్యదర్శి, స్టీఫెన్ ఆనంద్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు రెవ. డా॥ మారెళ్ళ స్టీఫెన్ ఆనంద్ అన్నారు. మండల పరిధిలోని పెద్దాపురప్పాడు గ్రామంలో శ్రీ" శే" మారెళ్ళ ఆనందరావు గారి మనవడు రెవ. డా॥ మారెళ్ళ స్టీఫెన్ ఆనంద్ ఆధ్వర్యంలో ఆయన పుట్టినరోజు మరియు వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో డా? అగర్వాల్స్ కంటి ఆసుపత్రి, రే ఆప్టిక్స్, క్లోవ్ డెంటల్ సహకారంతో కంటి, దంత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళ్ళజోళ్ళు అవసరమైన వారికి కళ్ళజోడు ఫ్రేములు ఉచితంగా అందజేసారు. అలాగే రక్త పోటు, మధుమేహంతో పాటు రక్త పరీక్షలు ఉచితంగా నిర్వహించడంతో బాటు ప్రముఖ కంటి వైద్యులు డా? తిరుమలశెట్టి అరుణ, సీనియర్ ఆప్టోమెట్రిస్ట్, దంత వైద్యులు డా? ఆనెం చైతన్య, ఎండియస్ మరియు వారి బృందం సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించి, కావలసిన మందులు, పేస్టు, బ్రష్ లను ఉచితంగా పంపిణీ చేసారు. అలాగే ఇటీవల విజృంభిస్తున్న విషజ్వరాలు, మలేరియా, డెంగ్యూ జ్వరాలు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అలాగే పరిసరాల పరిశుభ్రతలపై చక్కని అవగాహన కల్పించారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి పెద్దాపురప్పాడు గ్రామంతోపాటు చుట్టుపక్కల గ్రామాల నుండి సుమారు 500 మందికి పైబడి ప్రజలు హాజరై పలు వైద్య సేవలు పొందారు. స్టీఫెన్ ఆనంద్ ఫౌండేషన్ తరపున కాకినాడ నుండి వీరబాబు, న్యూ సీయోన్ బాప్టిస్ట్ చర్చ్ తరపున స్థానిక ప్రతినిధి టి.సుష్మ పర్యవేక్షించారు. వైద్య సేవలందించిన డాక్టర్ల బృందానికి, ఇతరత్రా సేవలందించిన ప్రతి ఒక్కరికీ వైద్య పరీక్షలు చేయించుకున్న ప్రజలతోపాటు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన స్టీఫెన్ ఆనంద్ కూడా అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురప్పాడు గ్రామ సర్పంచ్ బిరుదా శ్రీనివాస అప్పారావు, ఎంపిటిసి పబ్బినీడి ప్రసాద్, మాజీ సర్పంచ్ గొల్లపల్లి ప్రసాద్ గ్రామ పెద్దలు ముదే చంద్రశేఖర్, గుబ్బల రామస్వామి, కాలకురచ కామేశ్వరరావు, పొలినాటి శ్రీనివాస్, కనికెళ్ళ సుబ్బారావు, పొన్నాడ త్రినాధులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు రక్షణ ఏది..?




**రంగంపేట, పెన్ పవర్, జూలై 30:** మండలంలో ప్రజలకు ఎటువంటి వ్యాధులు సోకకుండా నిరంతరం పారిశుధ్య పనులు చేస్తున్న కార్మికులకు రక్షణ ఎక్కడ..? అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. వర్షాకాలం కారణంగా అతిసార వ్యాధి వ్యాపించకుండా ఉన్నత అధికారులు పారిశుద్ధ్య పనులు ఆగస్టు 10 వరకు పూర్తిస్థాయిలో చేపట్టాలని ఆదేశించారు. గ్రామాల్లో వీధుల్లో చెత్తాచెదారం, డ్రైనేజీలో పూడిక వంటి పనులు పారిశుద్ధ్య పనులు కార్మికులు చేస్తున్నారు. పారిశుద్ధ్య కార్మికులకు పంచాయతీ తరపున ఏడాదికి ఒక్కసారి ఇచ్చే పనిముట్లు,రక్షణ కవచాలు( గ్లౌజులు, రెయిన్ కోటు) మండలంలో ఎక్కడ ఇచ్చిన జాడే లేదని పలువురు అంటున్నారు. కరోనా సమయంలో జిల్లా పంచాయతీ వనరుల కేంద్రం ద్వారా రక్షణ కవచాలు ఇచ్చారు. ప్రస్తుతం వర్షాలకు పారిశుద్ధ్య పనులు చేస్తున్న కార్మికులకు చేతులు,కాళ్లు పుండ్లు పడిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కార్మికులందరికీ గ్లౌజులు,రెయిన్ కోటు ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

## ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం వేడుకలు



**గండేపల్లి, పెన్ పవర్, జూలై 30 :** ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం పురస్కరించుకొని ఆదిత్య కాలేజీ ఆఫ్ ఫార్మసీ లో 'నేచర్ క్లిక్ ' అనే పోటీని నిర్వహించారు. ప్రిన్సిపాల్ డా. కె. రవి శంకర్ మాట్లాడుతూ ప్రకృతిని పరిరక్షించడం మనందరి బాధ్యత మరియు నీటిని పొదుపుగా వినియోగించడం, ప్రకృతి వర్షం ద్వారా మనకు అందించిన నీటిని వృధాగా పోకుండా ఇంకుడు గుంతలు తవ్వడం, మొక్కలను ఎక్కువగా నాటడం, వీలైనంతవరకు ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించడం, మన పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం వలన ప్రకృతి పరిరక్షించుకోవచ్చు అని తెలియజేసారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నేచర్ క్లిక్- అందమైన ప్రకృతి దృశ్యాలను ఫొటోస్ తీసిన వారికీ పోటీని నిర్వహించి సర్టిఫికేట్స్ మరియు బహుమతులను అందచేశారు. దీనిలో భాగంగా ఆదిత్య కాలేజీ ఆఫ్ ఫార్మసీ హరిత ఎకో క్లబ్ వారు బ్రోచర్ ను విడుదల చేసారు. డా. కె. రవి శంకర్, డా. బి.ఎన్.బి. వైదేహి, ఎస్.తిరుమల దేవి, కె.జ్ఞానేశ్వరి, డా. ఎన్. దివ్య, ఇతర అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలు, రోడ్డు ప్రమాదాలపై న్యాయ అవగాహన సదస్సు.



**ఏలేశ్వరం, పెన్ పవర్, జూలై 30:** రోడ్డు ప్రమాదాలను నివారించాలంటే ప్రతి ఒక్కరు బాధ్యత తో డ్రైవింగ్ రూల్స్ పాటించాలని ప్రత్తిపాడు సివిల్ కోర్ట జడ్జ్ కాటంబాను, అన్నారు. రాష్ట్ర, జిల్లా న్యాయ సేవాధికార సంస్థల పిలుపుమేరకు మండల లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాలు నిషేధం, రోడ్డు ప్రమాదాల నివారణ పై న్యాయ అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. మండల పరిధిలోని యర్రవరం శ్రీ సూర్య జూనియర్ కాలేజీలో నిర్వహించ సదస్సుకు ప్రత్తిపాడు సివిల్ జడ్జ్ కాటంబాను ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ నూతన చట్టాల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలన్నారు. మాదకద్రవ్యాలు స్వీకరించడం లేదా రవాణా చేయడం రెండు నేరమేనని దీనికి కఠిమైన చట్టాలు ఉన్నాయన్నారు. మానవుల అక్రమ రవాణా వంటి అసాంఘిక నేరాల్లో చిక్కుకున్న వారికి భవిష్యత్తు అంధకారమేఅవుతుంది అన్నారు. ప్యానెల్ న్యాయవాదులు బుగత శివ,అవసరాల దేవి, బి. మధు, తదితరులు పాల్గొని మోటారు వాహన చట్టం అమలు, ద్విచక్ర వాహనదారుల హెల్మెట్ ఉపయోగం, లైసెన్స్ లేకుండా జరిగే ప్రయాణాలు, సీట్ బెల్ట్ ఉపయోగం తదితర విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ" చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, ప్రత్యేకించి విద్యార్థులు మోటార్ సైకిల్ లు లైసెన్సు లేకుండా, హెల్మెట్లు లేకుండా నడుపుతున్నారని, వీటివల్ల ప్రమాదాల బారిన పడుతున్నారని,పోలీసులు కేసులు నమోదు చేస్తే విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు కూడా శిక్షార్హులవుతారని పేర్కొన్నారు. ప్రమాదాల నివారణకు తమ వంతు ప్రయత్నం చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. నూతన చట్టాల పట్ల అవగాహన కలిగి ఉంటే ఇటువంటి నేరాలకు పాల్పడరని వారు పేర్కొన్నారు. ఈ సదస్సులో సూర్య కాలేజ్ కరస్పాండెంట్ కె.వివి సత్యనారాయణ, ప్రిన్సిపాల్ యలమంచిలి శేఖర్, గంటా శ్రీరామ్ ప్రసాద్ , మంతిన వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణార్జున ఫౌండేషన్ ఆధ్వర్యంలో వరద బాధితులకు అన్నదానం





**కూనవరం,పెన్ పవర్,జూలై 30.** కోతులగుట్ట ఏపీఆర్ స్కూల్ నందు వరద బాధితులకు కృష్ణార్జున ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో కూనవరం పోలీస్ ఆధ్వర్యంలో ఈరోజు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఎస్ ఐ కె శ్రీనివాస్ మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన చారిటబుల్ ట్రస్ట్ వారిని అభినందించారు. ఇటువంటి విపత్కర పరిస్థితులలో దాతలు ముందుకు రావాలని కోరారు. వరద బాధితులకు టార్పాలిన్సు,దోమతెరలు, నిత్యవసర వస్తువులు, దుస్తులు వంటి అత్యవసర వస్తువులు అందించవలసినదిగా కోరారు. కృష్ణార్జున రావు మాట్లాడుతూ సమస్యల్లో ఉన్నవారికి తన వంతు సాయం చేస్తున్నానని అదేవిధంగా వరద ముంపు బాధితుల సమస్యల చూసి తల్లడిల్లి పోయానని అన్నారు. సుమారు 300 మందికి అన్నదానం చేశారు.

## ఆర్వో ప్లాంట్లులో అకస్మాత్తుగా తనిఖీ



**రంగంపేట, పెన్ పవర్, జులై 30:**మండలంలోని ఆర్వో మినరల్ వాటర్ ప్లాంటులను ఇంజనీరింగ్ సహాయకులు అకస్మాత్తుగా తనిఖీ చేశారు.మంగళవారం ఇంచార్జ్ ఎండివో పి. వెంకటరత్నం ఆదేశాలు మేరకు మండలంలో మొత్తం 15 ఆర్వో మినరల్ వాటర్ ప్లాంటులలోని ,మినరల్ వాటర్ ప్లాంటులలోని పాఠశాల నీటి నమూనాలను సేకరించి 9 టెస్టులను నిర్వహించినట్లు తెలిపారు.పిహెచ్,క్లోరైడ్,ఫ్లోరైడ్, నైట్రేట్, రెసీవల్ క్లోరైన్,ఆల్కలినీటీ, హార్డెన్స్, ఐరన్ టెస్ట్, బ్యాక్టీరియాను గుర్తించడానికి హెచ్2ఎస్ టెస్ట్ ను కూడా చేసినట్లు నిర్వహించారు.15 ఆర్వో మినరల్ వాటర్ ప్లాంటులలో నిర్వహించిన టెస్టుల్లో అనుమతించదగ్గ మోతాదుల్లోనే ఉందని ప్రజలు తాగడానికి అనుకూలంగా నివేదిక వచ్చినట్లు ఇంచార్జ్ ఎండిఓ పి.వెంకటరత్నం తెలిపారు.

## గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన ఉండాలి

- సిడిపిఓ లక్ష్మి





**గంగవరం ,పెన్ పవర్, జూలై 30:**యుక్త వయసు వచ్చిన ప్రతి బాలిక తప్పనిసరిగా గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన కలిగి ఉండాలని ఐసిడిఎస్ సిడిపిఓ లక్ష్మి సూచించారు. మంగళవారం మండలంలోని వేములోవ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికోన్నత పాఠశాలలో సిడిపిఓ లక్ష్మి ఆధ్వర్యంలో భేటి బచావో- భేటి పడావో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ బాలల హక్కులు, పోక్సో చట్టం, బాల కార్మిక నిర్మూలన, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, బాల్య వివాహాలు వల్ల కలిగే నష్టాలు, పోషకాహారం తీసుకోవడం వల్ల కలిగే లాభాలు గురించి వివరించారు .అలాగే 100 రోజుల మిషన్ శక్తి కార్యక్రమం పై అవగాహన కల్పించారు .ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు నాగమణి, ఉపాధ్యాయులు నూకరత్నం, సునీత, ఐసిడిఎస్ సూపర్వైజర్లు సత్యవతి, విజయలక్ష్మి, అంగన్వాడీ కార్యకర్త లక్ష్మి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పోలవరం ఎమ్మెల్యే కారుఅద్దాలు పగలడం దాడి కాదు



**,జీలుగుమిల్లి ,పెన్ పవర్, జులై 30:** పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు కారు అద్దాలు పగలడం వెనక ఎటువంటి కుట్ర- దాడి కాదని ప్రమాదవశాత్తు జరిగిందని పోలవరం డిఎస్పి ఎన్ సురేష్ కుమార్ రెడ్డి వెల్లడించారు. మంగళవారం ఎమ్మెల్యే నివాసం వద్ద ఆయనను కలిశారు .అనంతరం జీలుగుమిల్లిలోని సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ టి. క్రాంత్ కుమార్ తో కలిసి ఆయన విలేకరుల సమావేశ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి సురేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సోమవారం రాత్రి పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు కారు అద్దం పగలడం వెనక ఎటువంటి కుట్రకోణం కాదని అన్నారు. తమ సిబ్బందితో అన్ని రకాల విచారణలు చేసిన తర్వాత నిర్ధారణ చేసినట్లు వెల్లడించారు. అయితే ఎమ్మెల్యే ఇంటి వద్ద కారుకు షెడ్డు వేస్తున్న సమయంలో వెనక అద్దానికి అక్కడ ఉన్న రాడ్డు తగిలిందని దానిని గుర్తించకపోవడం, అదే రోజు రాత్రి ఎమ్మెల్యే సిబ్బంది జీలుగుమిల్లి వచ్చి మళ్లీ ఇంటికి వెళ్లే సమయంలో ట్రైబల్ గురుకుల పాఠశాల వద్ద ఉన్న స్పీడ్ బ్రేకర్ ఎక్కి దిగగానే అద్దం చిట్లి పడిపోయినట్లు వెల్లడించారు. ఒక్కసారిగా అద్దం చిట్లి పడిపోవడంతో హఠాత్తుగా జరిగిన సంఘటనతో ఎమ్మెల్యే సిబ్బంది దుండగులు దాడి చేసినట్లు భ్రమపడి భయభ్రాంతులకు గురై ఎమ్మెల్యే బాలరాజు దృష్టికి తీసుకు వెళ్లినట్లు వెల్లడించారు. అంతేతప్పా ఎటువంటి దాడి కాదని డిఎస్పి స్పష్టం చేశారు. ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకు నిరంతరం రక్షణ కల్పిస్తామని వెల్లడించారు.

# పంట నష్ట వివరాలను తయారు చేయండి



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జులై 30:**వర్షాలు వరదలు వల్ల పంట నష్ట వివరాలను తయారు చేయాలని
రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన తాడేపల్లిగూడెం మండలంలోని వివిధ గ్రామాల్లో ముంపునకు గురైన పంట పొలాలను పరిశీలించారు. అనంతరం ఆయన రైతులతో మాట్లాడుతూ అధిక వర్షాలు, వరదల కారణంగా ముంపుకుగురై దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు వచ్చానన్నారు. పంట నష్టం వివరాలను వెంటనే తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. వివరాలు అందిన వెంటనే రైతులకు ఏ విధంగా పరిహారం అందించగలమో పరిశీలిస్తామన్నారు. ప్రతి సంవత్సరం వర్షాలు, వరదల కారణంగా కాలువ గట్లకు గండ్లు పడటం వల్ల పంట పొలాలు నీట మునుగుతున్నాయని తెలిసిందని చెప్పారు. పంట పొలాలు ముంపునకు గురి కాకుండా శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. రైతులు తక్కువ కాలపరిమితి గల వరి వంగడాలను సాగు చేయాలన్నారు. దళారులు ప్రమేయం లేకుండా తాడేపల్లిగూడెం ప్రాంతంలో సివిల్ సప్లైస్, అగ్రికల్చర్ శాఖల సమన్వయంతో ముందుగానే ధాన్యం సేకరణ కేంద్రాలను ఏర్పాటుకు సూచిస్తా మన్నారు. రైతులను ప్రభుత్వ పరంగా అన్ని విధాల ఆదుకుంటామని, ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు. పంట నష్టానికి సబ్సిడీ అందజేసే విషయంలో ఎస్ డి ఆర్ ఎఫ్, ఎన్ డి ఆర్ ఎఫ్ నిబంధనలున్నాయని తెలిపారు. ఇన్ పుట్ సబ్సిడీ అందజేయడానికి ఆలోచన చేస్తామన్నారు. మాధవరం, కంసాలపురం మధ్యలో కూలిపోయిన ఎర్రకాలువ బ్రిడ్జిని పరిశీలించి, రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ బ్రిడ్జి గత నాలుగు సంవత్సరాల క్రితం ఎర్రకాలవ ఉధృతికి కూలిపోయిందని, అప్పటి నుండి నిర్మాణం చేపట్టలేదని, దిగువన తాత్కాలికంగా రాకపోకలకు రహదారిని ఏర్పాటు చేసినట్లు రైతులు తెలిపారు.
ఈ పర్యటనలో రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఢిల్లీ రావు, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, తాడేపల్లిగూడెం నియో జకవర్గం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్, డిఆర్ఓ జె.ఉదయ భాస్కరరావు, తాడేపల్లిగూడెం ఇన్చార్జి ఆర్డిఓ మరియు కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.శివన్నారా యణరెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్. వెంకటేశ్వరరావు, ఏ.డి.ఎ మురళీకృష్ణ, తాహాసిల్దార్ బి.మురళీకృష్ణ, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి-ఎంపీపీ కృష్ణారెడ్డి





**గంగవరం, పెన్ పవర్, జూలై 30:**పిడతమామిడి పంచాయతీ పరిధిలో గల వేములోవ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికోన్నత పాఠశాల లోని సమస్యలు పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి సూచించారు. మంగళవారం ఆయన స్థానిక ప్రజా ప్రతినిధులు వైసిపి నాయకులతో కలిసి వేములవ ఆశ్రమ బాలికోన్నత పాఠశాల పిడతమామిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు .ఆశ్రమ పాఠశాలలో మంచినీటి సమస్య అధికంగా ఉందని అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలలోని సమస్యలను ఉన్నతాధికారులు దృష్టికి తీసుకు వెళ్లడం జరుగుతుందన్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు .పీహెచ్సీ కి వచ్చే రోగుల లకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు పిహెచ్సిలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఎంపీటీసీ కనక లక్ష్మి, సర్పంచులు మరిడమ్మ, లక్ష్మి, డిసిసిబి మాజీ డైరెక్టర్ యెజ్జు వెంకటేశ్వరరావు, సొసైటీ మాజీ డైరెక్టర్ సిద్ధార్థ తదితరులు ఉన్నారు.

## సమాజంలో ఐక్యత, శాంతి నెలకొల్పడానికి భక్తి మార్గం అనుసరించాలి.




మరిడమ్మ అమ్మవారికి సారె సమర్పించిన భక్తులు.



**ఏలేశ్వరం, పెన్ పవర్ జూలై 30:** సమాజంలో ప్రజల మధ్య ఐక్యత, శాంతి సామరస్యాలు నెలకొల్పడానికి ప్రజలు భక్తి మార్గం అనుసరించాలని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎన్ తిరుపతిరావు అన్నారు. ప్రతి ఏటా ఆషాడ మాసంలో స్థానిక లారీ ఓనర్ యూనియన్ ప్రాంగణంలో గల మరిడమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు నిర్వహించడం అన్నవాయితీగా వస్తుంది. దీనిలో భాగంగా విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో అమ్మవారికి పసుపు, కుంకుమ, గాజులు, చీర, సారె లతో పాటు 54 రకాల పిండివంటలు తో ఘనంగా మహిళలు బోనాలు సమర్పించారు. మరిడమ్మ జాతర మహోత్సవాల్లో భాగంగా ఆలయ సన్నిధిలో మహిళలు గోరింటాకు వేడుకను నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతిరావు మాట్లాడుతూ సనాతన హిందూ సాంప్రదాయంలో గ్రామ దేవతలకు ప్రతి ఏటా తీర్థ మహోత్సవాలు భక్తులు నిర్వహించడం సత్సంప్రదాయంలో భాగమన్నారు. అనంతరం భక్తులు పరాయణం చేశారు. తొలుత పాత బస్ స్టాండ్ దగ్గర ఉన్న శ్రీ వినాయకుని గుడి వద్ద నుండి ఊరేగింపు గా బయలుదేరి పురవీధులలో భక్తులు సంకీర్తన చేసుకుంటూ అమ్మ వారి ఆలయానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమం లో అమ్మ వారి పారాయణం, హనుమాన్ చాలీసా, భగవద్గీత, సుబ్రహ్మణ్యాష్టకం ఆలాపన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ సభ్యులు కె. కీరిటి బాబు, తూమురౌతు గురయ్య, సి. మల్లేస్వరి, ఎం ఎస్ కుమారి, కె. ఇందిరా, పి. దేవీ, వి. సూర్య కుమారి, జి. మహాలక్ష్మి,లలిత,లక్ష్మి, ఎన్. కామాక్షి, హైమావతి, అన్న పూర్ణ, సత్యనారాయణ, రమణ, శారదా, మంగమణి, సుభాషిణి, తదితర భక్తులు పాల్గొన్నారు. ముఖ్య అతిది గా విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎన్. తిరుపతి రావు గొల్లపూడి గణేష్ పాల్గొన్నారు. కాగా ఆలయ కమిటీ కార్యనిర్వాక సభ్యుడు బి. జగదీశ్ భక్తులకు సహాయ సహకారాలు అందించారు. ఈ యొక్క కార్యక్రమంలో అమ్మవారికి అతి ప్రీతికరమైన గోరింటాకు పండగ ఆచరించారు.

## పింఛన్లు నూరు శాతం పంపిణీ చేయాలి ఎంపీడీవో.



**అల్లవరం,పెన్ పవర్,జులై 30:**పింఛన్ల పంపిణీ పై జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం మండలంలోని పంచాయతీ కార్యదర్శులకు ఎంపీడీవో బి.కృష్ణమోహన్ అవగాహన సదస్సు నిర్వహించారు.ఎంపీడీవో మాట్లాడుతూ మండలంలో 23 సచివాలయాల పరిధిలో 9450 పింఛన్లు 166 మంది సిబ్బంది ఆగస్టు ఒకటి న పంపిణీ చేస్తారు అని అన్నారు. ఈ పంపిణీ కార్యక్రమాన్ని కార్యదర్శులు పరిరక్షణ చేస్తూ మొదటిరోజు 100 శాతం పూర్తి అయ్యేలా చూడాలని ఆదేశించారు.తహశీల్దార్ సునీల్ కుమార్ మాట్లాడుతూ ఉదయం 5 గంటలకు పంపిణీ మొదలు పెట్టాలని సాంకేతిక సమస్యలు వస్తే గ్రూప్ లో పోస్ట్ చేయాలని అన్నారు .ఈ సమావేశంలో ఎంపీడీవో బి కృష్ణమోహన్ ,తహసీల్దార్ సునీల్ కుమార్, ఏవో లక్ష్మణరావు,ఈవో ఆర్ డి ఎన్ వి సత్యనారాయణ,కార్యదర్శులు శ్రీనివాస్, రాజ్ మోహన్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## రైతులు ప్రకృతి వ్యవసాయాన్ని సద్వినియోగం చేసుకోండి



**జీలుగుమిల్లి, పెన్ పవర్, జులై 30 :**ప్రకృతి వ్యవసాయం వలన రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందే అవకాశం ఉందని సబ్సిడీపై వచ్చే వాటిని సద్వినియోగం చేసుకోవాలని జనసేన పార్టీ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్ పేర్కొన్నారు. ఎస్సీ కార్పొరేషన్ నిధుల ద్వారా డ్రమ్ములను మంగళవారం ఆయన వ్యవసాయ క్షేత్రంలో ప్రకృతి వ్యవసాయం చేసే ఎస్సీ రైతులకు పంపిణీ చేశారు. మండలంలో మొత్తం 75 డ్రమ్ములు మంజూరు కాగా జీలుగుమిల్లి 39 తాటియాకులగూడెం 12 రాచన్నగూడెం 11 స్వర్ణ వారి గూడెం 5 ములగలంపల్లి 8 మంది రైతులకు ఉచితంగా అందజేశారు. ప్రకృతి వ్యవసాయం అధికారుల సూచనల మేరకు ఈ డ్రమ్ములలో ప్రకృతి ప్రసాదంగా వచ్చే ఆకులు కాండాలతో కషాయాలు తయారు చేసుకుని పంటలకు వాడి మేలైన పంటలను పండించి ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, టిడిపి మండల అధ్యక్షులు సుంకవల్లి సాయి, ఎన్ఎఫ్ఏ హుస్సేన్, ఎంటిఎల్ దినేష్, ఎంటి లు ధర్మరాజు, శాంత కుమారి, ఎల్ టు నాగలక్ష్మి, లక్ష్మణ్, మండల ఇన్చార్జి బుర్రు నాగేశ్వరరావు, ఐ సి ఆర్ పి వెంకటేశ్వరరావు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో పశ్చిమబెంగాల్ యువకుడు మృతి



**కరప, పెన్ పవర్, జూలై 30:** 132/11 కేవీ విద్యుత్ లైన్ మరమ్మతు పనులు చేస్తుండగా పశ్చిమ బెంగాల్ యువకుడు సహిదుల్ షేక్(16) మృతి చెందిన ఘటన కరప మండలం అరట్లకట్ట సమీపంలో జరిగింది. పోలీసులు తెలిపిన కథనం మేరకు.... పశ్చిమ బెంగాల్ రాష్ట్రం మాల్దా జిల్లా మహేష్ బతాని గ్రామం నుంచి సహిదుల్ హక్, జియాహుల్ హక్ మరికొంతమంది విద్యుత్ శాఖకు సంబంధించి 132/11 కేవీ విద్యుత్ లైన్ మరమ్మతు పనులు చేయడానికి వచ్చారు. అరట్లకట్ట సమీపంలో అక్కడక్కడ ఉన్న నాలుగు విద్యుత్ టవర్లలో రెండు టవర్లపై మంగళవారం ఒక్కొక్క టవర్పై ముగ్గురు వంతున పనిప్రారంభించారు. ఒకటవర్నుంచి మరొక టవరు ఎర్త్ వైరు లాగుచుండగా అకస్మాత్తుగా విద్యుత్ ఇండక్షన్ రావడంతో టవర్పైనుంచి ఎర్త్ వైరును కిందికి వదిలేశారు. అదేసమయంలో కిందపనిచేస్తున్న సహిదుల్ షేక్ పైన పడింది. బురద నీటిలో ఉండటంవల్ల విద్యుదాఘాతం సంభవించి అతను మృతిచెందాడు. అపస్మారక స్థితిలో ఉన్న అతనిని చికిత్సకోసం కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి, అప్పటికే మృతి చెందినట్టు తెలిపారు. మరొకతనికి తీవ్రగాయాలవ్వగా కాకినాడలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.
ఈమేరకు కరప ఎస్ఐ టి.రామకృష్ణ కేసునమోదుచేసి, దర్యాప్తు చేస్తున్నారు

# ప్రభుత్వ కళాశాలను బలోపేతం చేయండి - ఎమ్మెల్యే శ్రీనివాస్

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జూలై 30 :**
ప్రభుత్వ కళాశాలలను అభివృద్ధి చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఇంటర్మీడియట్ ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి పెంటపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధాన అధ్యాపకులు కే చంద్రశేఖర్ బాబు అధ్యాపకులతో కలిసి మంగళవారం ఎమ్మెల్యే శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీనివాస్ అధ్యాపక బృందంతో మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యను అభివృద్ధి చేయాలనే సదుద్దేశంతో కూటమి ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. అవి విద్యార్థులకు సక్రమంగా అందే విధంగా చూడవలసిన బాధ్యత అధ్యాపకులపై ఉందన్నారు. అలాగే విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వారికి నాణ్యమైన విద్యను అందించి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. ప్రభుత్వ కళాశాల బలోపేతానికి అంతా కష్టించి పనిచేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని శ్రీనివాస్ కోరారు. ఈ కార్యక్రమంలో చరిత్ర అధ్యాపకుడు దేవరాజ్, వృత్తి విద్య కోర్సధ్యాపకులు శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



# సిఎస్ఆర్ నిధులతో కెనాల్ ప్రాంత అభివృద్ధి

- కార్పొరేషన్ కమిషనర్ భావన వెల్లడి



**కాకినాడ.పెన్ పవర్ జులై 30 :**కొబ్బరి బొండాల వ్యర్థాలు, చెత్తాచెదారంతో అపరిశుభ్రతకు నిలయంగా మారిన సామర్లకోట కెనాల్ కు ఇరువైపులా సిఎస్ఆర్ నిధులతో సుందరీకరణ చేపట్టనున్నట్లు కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన తెలిపారు. మంగళవారం ఆమె ప్రతాప్ నగర్ బ్రిడ్జి నుంచి ఇంద్రపాలెం వంతెన వరకు అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సుమారు 1.5 కిలోమీటర్ల పరిధిలో కెనాల్ ప్రాంతాన్ని పరిశుభ్రం చేయించి ఫెన్సింగ్ ఏర్పాటు చేయడంతో పాటు మొక్కల పెంపకం వంటి అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు కమిషనర్ తెలిపారు. సిఎస్ఆర్ నిధులతో ఈ ప్రాంత సుందరీకరణకు చర్యలు తీసుకుంటామన్నారు. అంతకు ముందు డైరీ ఫారం ప్రాంతంలో ప్రతిపాదించిన అన్న క్యాంటీన్ పనుల ప్రగతిని కమిషనర్ పరిశీలించారు. వచ్చే నెల ఐదో తేదీ నాటికల్లా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఆగస్టు 15 నుంచి అన్నా క్యాంటీన్లను వినియోగంలోకి తేవాలన్న ప్రభుత్వ ఆదేశాల నేపద్యంలో పనులు మరింత వేగవంతం చేయాలని సూచించారు.చీడీలపౌరడ్రైన్ సందర్శించి అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. 12వ సర్కిల్ పరిధిలోని బాల భవన్ వద్దనున్న మస్తర్ కేంద్రాన్ని కమిషనర్ ఉదయం 5:30 కు సందర్శించారు. పారిశుద్ధ్య కార్మికుల హాజరును పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేశారు. పూర్తిస్థాయిలో సిబ్బంది ఉన్నారో లేదో ఆరా తీశారు. సకాలంలో పారిశుద్ధ్య కార్మికులు విధులకు హాజరవుతున్నారో లేదో పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇంటింటికి చెత్త సేకరణ,తడి పొడి చెత్త సేకరణ విషయంలో పారిశుద్ధ్య కార్మికులు మరింత అంకితభావంతో పనిచేయాలని సూచించారు. అదే సమయంలో ప్రజలు కూడా తమ వంతు సహకారం అందించాలని కోరారు. ప్రజలు కూడా సహకరించినప్పుడే మెరుగైన సేవలందించగలమని కమిషనర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ సూపరింటెండెంట్ ఇంజనీర్ పి.సత్యకుమారి ఎం హెచ్ వో డాక్టర్ పృద్విచరణ్, పలువురు డిఇలు,ఏఈలు,అధికారులు కమిషనర్ వెంట ఉన్నారు.

## వర్షాకాల వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరం

డాక్టర్ సూర్య కిరణ్ సలాది



**కాకినాడ.పెన్ పవర్ జులై 30 :**స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో వర్షాకాల వ్యాధుల పట్ల శ్రీసూర్య చంద్ర హోమియో హాస్పిటల్ వారిచే అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ , పీ.జి కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి. ఇ.వి.ఎల్. నాయుడు తెలిపారు.వర్షాకాలంలో తడిగా, చిత్తడిగా ఉండే ప్రాంతాలు, దోమల స్వైర విహారం, వాతావరణ కాలుష్యం, క్రొత్త నీరు వెరసి వ్యాధులకు ఆలవాలం. ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో శ్రీ సూర్య చంద్ర హోమియో హాస్పిటల్ వారిచే విద్యార్థులు, ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలను తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ హోమియో వైద్య నిపుణులు డాక్టర్ సూర్య కిరణ్ సలాది మాట్లాడుతూ వర్షాకాలంలో వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉంటూ వైద్య అధికారుల సూచనలు పాటించాలని, కాచిచల్లార్చిన నీరు త్రాగడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, ఒ.ఆర్.ఎస్. కి బదులుగా చిటికెడు ఉప్పు, పంచదార కలిపిన నీటిని త్రాగడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు తమ ఇంట్లోనే కాకుండా తమ పరిసరాలలో ఉండే వారికి అవగాహన కల్పించాలని అన్నారు. ఇంటి పరిసరాలలో ఉండే దోమలకు ఆలవాలమయ్యే పాత ప్లాస్టిక్ వస్తువులు, రబ్బర్ టైర్లవంటి వ్యర్థాలను తొలగించాలని అన్నారు. వర్షాకాలంలో దగ్గు, జలుబు జ్వరం వంటి వ్యాధులతో పాటు, డెంగ్యూ, డయేరియా వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందని కావున తగు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. రోగ నిరోధక శక్తిని పెంచే పదార్థాలను గురించి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్. బృందాన్ని ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్. శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సి.సత్యనారాయణ, ఇన్చార్జి ఎన్. మూర్తి, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం అధికారులు టి. తేజేశ్వరరావు , గౌరీప్రియ, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాదం ఎస్.వి.వి.ఎస్.సుందరరావు కు 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు



**కాకినాడ.పెన్ పవర్ జులై 30** :జె.ఎన్.టి.యూ.కె నిపుణుల బృందం సిఫార్సు మేరకు బాదం ఎస్.వి.వి.ఎస్. సుందరరావు సిద్ధాంత వ్యాసం " ఏన్ ఇన్వెస్టిగేషన్ ఆన్ స్ట్రెంథనింగ్ స్ట్రక్చరల్ ఎలిమెంట్స్ ఆఫ్ వేరియన్ గ్రేడ్స్ ఆఫ్ కాంక్రీట్ ఆడాప్టింగ్ డిఫరెంట్ టెక్నిక్స్ " జెఎన్టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది .ఈయనకు ఏహెచ్ ' డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ ' అవార్డు సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో లభించినది . శ్రీ బాదం ఎస్.వి.వి.ఎస్.సుందరరావు తన సిద్ధాంత వ్యాసాన్ని కాకినాడలోని జెఎన్టియుకె యూనివర్శిటీ రీసెర్చ్, డెవలప్మెంట్ డైరెక్టర్,సివిల్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ డా.వి.రవీంద్ర అధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు .

## సామాన్యులపై భారాలు వేస్తూ కార్పొరేట్ ల సంపద పెంచుతున్న మోడీ సర్కార్

- కేంద్ర బడ్జెట్ కేటాయింపులపై సిపిఎం నిరసన




**కాకినాడ.పెన్ పవర్ జూలై 30 :** సామాన్యులపై భారాలు వేస్తూ, దేశ సంపదను కార్పొరేట్ లకు దోచిపెట్టే విధంగా రూపొందించిన కేంద్ర బడ్జెట్ -2024 కు నిరసనగా మంగళవారం ఉదయం కాకినాడ మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు.

ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కన్వీనర్ ఎం. రాజశేఖర్, జిల్లా నాయకులు దువ్వ శేషబాబ్జీ, జి. బేడిరాణి, నగర సీనియర్ నాయకులు కె. సత్తిరాజు, ట్రేడ్ యూనియన్ నేత సిహెచ్. రాజ్ కుమార్ తదితరులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ కాకులను కొట్టి గద్దలకు వేసే చందంగా ఉందని విమర్శించారు. గ్రామీణ ఉపాధి హామీ పథకానికి నిధులు పెంచి, పట్టణాల్లో కూడా ఉపాధి పథకం ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ ఉంటే , 500 లిస్టెడ్ కంపెనీలకు ఉపాధి కల్పన పేరుతో ప్రజల సొమ్ము దారాదత్తం చేసే స్కీం ప్రకటించారని ఎద్దేవా చేశారు. ధరల నియంత్రణ కు, ఆహార భద్రతకు ఈ బడ్జెట్ తిలోదకాలు ఇచ్చిందని విమర్శించారు. దేశంలో నిరుద్యోగం గతంలో ఎన్నడూ లేని విధంగా తాండవిస్తుంటే బిజెపి పాలకుల చర్యలు నిరుద్యోగాన్ని మరింత పెంచేవిగా ఉన్నాయన్నారు.

అదేవిధంగా ఒకప్రక్క ఆంధ్రప్రదేశ్ ఎంపీల సహాయంతో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పటికీ కనీసం విభజన చట్టం హామీలు అమలుకు గాని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి గాని నిధుల కేటాయింపు గురించి స్పష్టత లేదన్నారు. రాజధాని నిర్మాణానికి గ్రాంట్ రూపంలో కాకుండా అప్పు రూపంలో 15,000 కోట్లు ఏర్పాటు చేస్తామని ప్రకటించడం ద్వారా బిజెపి మరోసారి మన రాష్ట్రానికి అన్యాయం చేసిందన్నారు. ప్రజలంతా కేంద్ర బడ్జెట్ ను వ్యతిరేకించాలన్నారు.టిడిపి, జనసేన ఎంపీలు పార్లమెంటు లో రాష్ట్ర ప్రజల వాణి వినిపించి, ప్రత్యేక హోదా సాధించడానికి చిత్తశుద్ధి గా కృషి చేయాలన్నారు. వ్యవసాయం, చిన్న మధ్యతరహా పరిశ్రమలను ఆదుకోవాలని కోరుతున్నామన్నారు. పెట్రోల్, డీజిల్,గ్యాస్, నిత్యావసర ధరలు అదుపులో ఉంచాలని, మందులు, వైద్య పరికరాలపై జి. ఎస్.టి. పూర్తిగా తొలగించాలని సిపిఎం డిమాండ్ చేస్తోందన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు, నగర కమిటీ సభ్యులు మలక వెంకట రమణ, దుంపల ప్రసాద్, కె. సత్తిబాబు, సూరిబాబు లతో పాటు చంద్రమళ్ళ పద్మ, నర్ల ఈశ్వరి, డి. క్రాంతి కుమార్, ఆర్. ఈశ్వరరావు, మేడిశెట్టి వెంకట రమణ, అనపర్తి ఏడుకొండలు, ఎం. రవి, తలుపులమ్మ, రాణి, వాసు, ఎస్.కె. పద్మ, ఎన్. సూర్యనారాయణ, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## జె.ఎన్. టి యూ కె ఇన్చార్జి రిజిస్ట్రార్ గా భాద్యతలు స్వీకరించిన ప్రొ.వి.రవీంద్రనాధ్



**కాకినాడ.పెన్ పవర్ జులై 30 :**జెఎన్టీయూకె యూనివర్శిటీ ఇన్చార్జి రిజిస్ట్రార్ ప్రొ.వి.రవీంద్రనాధ్ మంగళవారం ఉదయం భాధ్యతలు చేపట్టారు. ఏ సందర్భంగా ఆయనను ఇన్చార్జి ఉపకులపతి ప్రొ.కె.వి.ఎస్ . మురళీ , ప్రొ . కెవి . రమణ ,ఓ.ఎస్డి ప్రొ.డి. కోటేశ్వరరావు , యూనివర్సిటీ అధికారులు ,మాజీ ఉపకులపతులు ,అధ్యాపకులు , టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇన్చార్జ్ ఉపకులపతి ప్రొ.కె.వి.ఎస్.మురళీకృష్ణ మాట్లాడుతూ ఇంజనీరింగ్ విభాగాలు అన్నింటికీ వెన్నెముక వంటివి గణితం కానీ ,అటువంటి గణిత విభాగం ప్రొఫెసర్ అయినటువంటి ప్రొ.వి. రవీంద్రనాథ్ యూనివర్శిటీ పరిపాలనతో ముఖ్యమైనటువంటి రిజిస్ట్రార్ పోస్టులో ఉండడం ముదావహమన్నారు .యూనివర్సిటీలో 10 సంవత్సరాల అనుభవంతో అందరి కన్నా సీనియర్ అయిన ప్రొ.వి. రవీంద్రనాథ్ సలహాలు , సూచనలతో యూనివర్శిటీ అడ్మినిస్ట్రేషన్లో ముందుకు సాగుతామన్నారు .ఇన్చార్జి రిజిస్ట్రార్ ప్రొ.వి.రవీంద్రనాధ్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు .జెఎన్ఎయుకె రిజిస్ట్రార్ గా నియమించి తనపై గురుతర బాధ్యత అప్పగించారన్నారు . యూనివర్సిటీలోని డైరెక్టర్ అడ్మిషన్స్ గాను, ఆర్ డీ డైరెక్టర్ గాను , ఓఎస్డిగాను అధికారులు , సిబ్బంది సహకారంతో విధులు నిర్వర్తించానన్నారు . యూనివర్శిటీ పరిపాలనలో భాగంగా వివిధ హోదాలలో పదవులు లభిస్తుంటాయని , ఇప్పుడు రిజిస్ట్రార్ నియమితులు కావడంతో విభిన్న ఆలోచనలు , నూతన సంస్కరణలతో యూనివర్శిటీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.ఇన్ ఛార్జి డైరెక్టర్ , అకడమిక్ ఆడిట్ నియమితులైన ప్రొ.జి. యేసురత్నం దీవీఏ డైరెక్టరేట్ బాధ్యతలు స్వీకరించగా ఇన్చార్జి ఉపకులపతి ప్రొ . కెవి.ఎస్.బి. మురళీకృష్ణ , రెక్టార్ ప్రొ . కెవి .రమణలు , ఇన్ ఛార్జ్ రిజిస్ట్రార్ ప్రొ.వి. రవీంద్రనాథ్ , ఓఎస్డ్ ప్రొ.డి.కోటేశ్వరరావు , డైరెక్టర్లు , టీచింగ్ , నాన్ టీచింగ్ సిబ్బందిఅభినందించారు .అనంతరం మధ్యాహ్నం ప్రొ.ఎస్.మోహన్ రావు యుసిఇకె ఇంచార్జి ప్రిన్సిపాల్ గా బాధ్యతలు స్వీకరించారు . ఇన్చార్జి ఉపకులపతి ప్రొ.కెవిఎస్.మురళీకృష్ణ ,ఇన్ ఛార్జ్ ప్రిన్సిపాల్ ప్రొ . ఎస్.మోహన్ రావులు యునికెలో 1950 లో విద్యనభ్యసించి మెట్రో మ్యాన్ గా ప్రసిద్ధిగాంచిన పూర్వ విద్యార్థి , పద్మవిభూషణ్ అవార్డు గ్రహీత మెట్రో మ్యాన్ " డా.ఇ.శ్రీధరన్ తో వీడియో కాల్లో సంభాషించి శుభాకాంక్షలు తెలియజేశారు . యుసిఐకెలో చదివిన వారు అత్యున్నత హోదాలలో ఉంటారన్నారు . ఇన్చార్జి ఉపకులపతి ప్రొ.కె.ఏ.ఎస్ ... మురళీకృష్ణ సారధ్యంలోని కొత్త బృందం తమ విధులను నిస్పక్షపాతంగా నిర్వర్తించాలని సూచించారు." ఎవరైతే ప్రతీ రోజు సమయానికి గౌరవం ఇస్తారో వారికి ప్రపంచం మొత్తం ఒకరోజు గౌరవం ఇస్తుదన్నారు " శ్రీధరన్ . నాలో ఈ సమయపాలన నేర్పినది యుసిఇకే గురువులేనన్నారు .ప్రొ . కె.ఎస్ . మురళీకృష్ణ సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి అయిన తర్వాత ఢిల్లీ మెట్రోలో తనను కలిసిన క్షణాన్ని డా.ఇ. శ్రీధరన్ గుర్తు చేసుకోవడంతో పాటు తాను చదువుకున్న రోజులను గుర్తు చేసుకున్నారు .ఈ కార్యక్రమంలో రెక్టార్ ప్రొ . కెవి . రమణ , ఓఎస్ ప్రొ.డి. కోటేశ్వరరావు , మాజీ ఉపకులపతులు ప్రొ.జీవిఆర్.ప్రసాదరాజు , ప్రొ.కె. పద్మరాజు , డైరెక్టర్లు , స్పెషల్ ఆఫీసర్లు , ప్రిన్సిపాల్ , వైస్ ప్రిన్సిపాల్స్ ,టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది ,పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు .

## అంగన్వాడీ కార్యకర్తలకు సమావేశం ఏర్పాటు



**తాళ్ళపూడి, పెన్ పవర్, జులై 30:**తాళ్ళపూడి ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపీపీ జొన్నకూటి పోసిరాజు, ఎంపిడిఓ రమణ ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలకి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ అంగన్వాడీ సెంటర్లు ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచాలని, సెంటర్లలో పంపిణీ చేసే గుడ్లు, పప్పు, బియ్యం మొదలగునవి తీసుకునేటప్పుడు పరిశీలించాలని అన్నారు. పాడైపోయినవి తీసుకోవద్దని సూచించారు. స్టాక్ వస్తే వెంటనే పై అధికారులకు తెలియజేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్లు భాగ్య కుమారి, భానుమతి, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి టాలెంట్ టెస్ట్ లో రాష్ట్రస్థాయి ద్వితీయ ర్యాంకు సాధించిన నేహా శ్రీ.



**ఏలేశ్వరం, పెన్ పవర్, జూలై 30: )** రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన గోదావరి టాలెంట్ టెస్ట్ తెలుగులో ద్వితీయ రాంక్ సాధించిన నేహ శ్రీ ని ఉపాధ్యాయులు మంగళవారం అభినందించారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న ఎస్.నేహ శ్రీ గోదావరి తెలుగు టాలెంట్ టెస్ట్ లో రాష్ట్రస్థాయిలో రెండో ర్యాంకు సాధించింది. నేహ శ్రీ పడాల చారిటబుల్ ట్రస్ట్, దానా పౌండేషన్,వారధి ప్రాజెక్టు వారి సహాయ సహకారాలతో విద్యను అభ్యసిస్తుంది. గోదావరి తెలుగు టాలెంట్ టెస్ట్ లో రెండో ర్యాంకు సాధించినందుకు గాను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్. లక్ష్మీ తులసి చేతుల మీదుగా స్నేహశ్రీకు సర్టిఫికెట్,షీల్డ్, మెడల్,నగదు చెక్కును అందజేయడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయ బృందం నేహ శ్రీను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్కూ్నా కాకినాడ లో ద్విచక్ర వాహనదారులకు అవగాహన




**కాకినాడ.పెన్ పవర్ జులై 30 :**తరచుగా జరుగుచున్న రోడ్డు ప్రమాదాల నుండి రక్షణ పొందేందుకు విద్యార్థుల్లో అవగాహన కల్పించే ఉద్దేశంతో ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎంఎస్ఎన్ క్యాంపస్ కాకినాడ నందు ఎన్ఎస్ఎస్ జాతీయ సేవాసమితి ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనదారులకి హెల్మెట్ ఎట్లాంటి రక్షణ ఇస్తుంది అనే అంశం మీద ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ ఎం శ్రీదేవి ,డాక్టర్ కే హరిబాబు ఒక అవగాహన కార్యక్రమాన్ని క్యాంపస్ లో గల సిబ్బంది,విద్యార్థులకు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తరచుగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు వల్ల అనేకమంది తమ ప్రాణాలను కోల్పోతున్నారని ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ను ధరించకుండా రోడ్డు భద్రతా నియమాలు పాటించకుండా అతివేగంతో బైక్ నడుపుతూ తమ ప్రాణాలను పోగొట్టుకుంటున్నారని తద్వారా తమపై ఆశలు పెట్టుకున్న తల్లిదండ్రులకు శోకాన్ని మిగులుస్తున్నారని కనుక ద్విచక్ర వాహదారులు నిర్లక్ష్యాన్ని వీడి హెల్మెట్ ను విధిగా ధరించి భద్రతా నియమాలను పాటిస్తూ వాహనాలు నడపడం ద్వారా ప్రమాదాల బారిన పడకుండా తమను తామరక్షించుకునే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్ ప్రశాంతిశ్రీ ముఖ్య అతిథిగా, డాక్టర్ ఎం పోచయ్య, డాక్టర్ మధు కుమార్, డాక్టర్ గోపి, వాసంశెట్టి శ్రీనివాసరావు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## ముంపు ప్రాంతాల్లో ఎమ్మెల్యే పితాని పర్యటన

**పోడూరు, పెన్ పవర్, జూలై -30:**అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలకు ముంపునకు గురైన పంట పొలాలను ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ బుధవారం పర్యటించి పరిశీలించనున్నారని క్యాంపు కార్యాలయం ప్రతినిధి రామాంజనేయులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం ఆచంట నియోజకవర్గంలోని పోడూరు, మండలం మినిమించిలిపాడు, తూర్పుపాలెం, ఆచంట మండలం ఆచంట వేమవరం గ్రామాలను పర్యటిస్తారని అని చెప్పారు. నాయకులు, రైతులు పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com

# రాజకీయాలు అతీతంగా అభివృద్ధి.

# భవిషత్ అవసరాలకు పెద్ద పీట.

**మండపేట. పెన్ పవర్. జులై 30:**మండపేట నియోజకవర్గాన్ని రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నానని మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పేర్కొన్నారు. మండపేట పురపాలక సంఘ కౌన్సిల్ సమావేశం చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఎక్స్ అఫిషియో సభ్యునిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ ఐదేళ్ల క్రితం సరిగ్గా జులై 28న శాసనసభ సమావేశాలు జరిగాయని పేర్కొన్నారు. ఆ సమావేశాల్లో తాను శాసనసభ్యుడిగా పాల్గొని అన్న క్యాంటీన్ లపై ప్రశ్నించానని పేర్కొన్నారు. అప్పుడు మంత్రి బొత్స సత్యనారాయణ అన్న క్యాంటీన్లు కొనసాగుతాయని ప్రకటించారని పేర్కొన్నారు. కాగా అవకతవకలు సరిచేసి అన్న క్యాంటీన్లు ఆరంభిస్తామని చెప్పారని సరిగ్గా ఆగస్టు ఒకటిన అన్న క్యాంటీన్లను మూసివేసారని పేర్కొన్నారు. పేదవారికి అతి తక్కువ ధరకే భోజనం పెట్టే విధానం ఆ ప్రభుత్వానికి నచ్చకపోవడం విచారకరమన్నారు. ఐదేళ్లపాటు అన్న క్యాంటీన్లు మూతపడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు.తమ కోటమి ప్రభుత్వం ప్రకటించిన విధంగా వచ్చే నెల నుండి అన్న క్యాంటీన్లు ఆరంభిస్తున్నట్లు వెల్లడించారు.కాగా మండపేట ఏడిది రోడ్డులోని అన్న క్యాంటీన్ మరమ్మతులకు సంబంధించి మున్సిపాలిటీ నిధులు మంజూరు చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. కౌన్సిల్ , చైర్ పర్సన్ ను అభినందించారు. ఇదే అంశంలో చైర్పర్సన్ కు ఒత్తిడి ఎదురైనప్పటికీ నిధులు కేటాయించడం అభినందనీయమని పేర్కొన్నారు. గతంలో ధాన్యం కమిషన్ సొమ్ములతో డొక్కా సీతమ్మ భవనం నిర్మించమన్నారు. అలాగే గొల్లపుంత లో మహిళా శక్తి భవనం నిర్మాణానికి నిధులు ఇచ్చామన్నారు. పూర్తిగా కావచ్చే దశలో ఉందన్నారు. అప్పటి వైఎస్అర్ పార్టీ నాయకులు తాను కమిషన్ సొమ్ములు దిగమింగినట్లు తనపై ఆరోపణలు గుప్పించారని ఆరోపించారు. దీనికి అప్పటి ఉపముఖ్యమంత్రి పిల్లి సుభాష్ చంద్రబోస్ హయాంలో జరిగిన సమావేశంలో తాను ప్రతి సవాల్ విసిరానని గుర్తు చేశారు. డ్వాక్రా సంఘాల వారి వివాహాలు చేసుకునేందుకు ఆయా డ్వాక్రా భవనాలు ఉపయోగకరంగా ఉంటాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. వచ్చేనెల శ్రావణమాసంలో గొల్ల పుంత మహిళా శక్తి భవన్ భవనాన్ని ప్రారంభిస్తామని వెల్లడించారు. మండపేట మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఉన్న పాత పార్కు ఖాళీ స్థలం గంజాయి అడ్డాగా మారిందని ఎమ్మెల్యే ఆరోపించారు. గత కొన్ని ఏళ్లు గా నిరుపయోగంగా ఉందని అభిప్రాయపడ్డారు. ఇక్కడ గతంలో ఇండోర్ స్టేడియం ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నప్పటికీ కార్యాచరణ జరగలేదని వాపోయారు. అక్కడ భవిష్యత్తు తరాలకు ఉపయోగకరంగా ఉండే మంచి నిర్మాణాన్ని చేపట్టాల్సి ఉంటుందని దీనికి కౌన్సిలర్ సభ్యులంతా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మండపేట పురపాలక సంఘానికి 2000లో తాను చైర్మన్ గా ఎన్నికైన సమయం లో పరిస్థితిని వివరించారు. కనీసం జీతాలు ఇచ్చే పరిస్థితి ఉండేది కాదని పేర్కొన్నారు. దివంగత వేగుళ్ళ వీర్రాజు చేసిన ఆలోచన వల్ల మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ ద్వారా అప్పట్లో రాజమండ్రి,కాకినాడ కు లేని ఆదాయం మండపేటకు వచ్చేదన్నారు. అనంతరం దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వమే జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకున్నారన్నారు. అప్పటినుంచి జీతాల భారం తప్పిందన్నారు. ఇక తాను చైర్మన్ గా ఉండగా వ్యవస్థను గాడిలో పెట్టానని అనంతరం ఆదాయ వనరులు పెంపు కోసం కృషి చేశామన్నారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు మున్సిపాలిటీ ఆర్థిక పరిపుష్టి కలిగి వుందని పేర్కొన్నారు . ఈ అత్యంత ఖరీదైన ప్రదేశాన్ని ప్రజలకు ఉపయోగపడే విధంగా మలుచుకునేలా చర్యలు చేపడతామని వెల్లడించారు . విద్యుత్ శాఖకు సంబంధించి నియోజకవర్గంలో 78 ట్రాన్స్ఫార్మర్లు అవసరమవుతాయని పేర్కొన్నారు. ఇందులో కపిలేశ్వరపురం మండలంలో 38, మండపేట పట్టణంలో 27 మంజూరు అయ్యాయన్నారు. ఇప్పటికే కపిలేశ్వరపురం మండలం కోరుమిల్లి లో ఆరు ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేశామని తెలిపారు. వచ్చే రెండు మూడు నెలల్లో అన్నిచోట్ల ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు . ఇప్పటికీ మండపేటకు మూడు సబ్ స్టేషన్ లో ఉన్నప్పటికీ భవిష్యత్తు అవసరాల దృష్ట్యా మండపేట పట్టణ పరిధిలో సబ్ స్టేషన్ నిర్మాణం ఆవశ్యకతను ఆయన వివరించారు. దీంతో పట్టణంలోని మూడు ప్రదేశాల్లో దీన్ని ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించాలని పేర్కొన్నారు.



# భీమా తో ధీమా.

# పాలసీలు సద్వినియోగం చేసుకోవాలి.



**మండపేట.పెన్ పవర్.జూలై 30:** భారత ప్రభుత్వం తపాలా శాఖ అనుబంధ సంస్థ ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ గ్రూప్ ఆక్సిడెంట్ గార్డ్ పాలసీలు ప్రవేశపెట్టినట్లు మండపేట పోస్టల్ సిబ్బంది కొండపల్లి సూర్య నారాయణ, కె.వి.నారాయణరావులు తెలిపారు. మంగళవారం మండపేట ప్రధాన తపాలా కార్యాలయం వద్ద ఇన్సూరెన్సు శిబిరాన్ని పోస్టు మాస్టర్ జి. శివయ్య ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 18-65 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న ప్రతి ఒక్కరికి ఈ పాలసీ తీసుకోవచ్చుననీ వివరించారు.ఈ పాలసీలు రూ.320 రూపాయలకు రూ.5 లక్షల ప్రమాద బీమా,రూ.555 రూపాయలకు రూ.10 లక్షల ప్రమాద బీమా,రూ.755 రూపాయలకు 15 లక్షల ప్రమాద బీమా కల్పిస్తున్నట్లు వివరించారు. పాలసీదారులు ప్రమాదవశాత్తు జరిగే అన్నిటికీ ఈ పాలసీలు వర్తిస్తాయని వారు తెలిపారు. పూర్తి స్థాయి లేదా పాక్షిక అంగవైకల్యం కలిగిన బీమా పరిహారం అందుతుందన్నారు. పాలసీ తీసుకున్న నెల రోజుల తర్వాత హెల్త్ చెక్ ఆప్ (40రకాల బ్లడ్ టెస్టు) ఉచితంగా చేసుకొనవచ్చుననీ చెప్పారు. ప్రమాదం జరిగి హాస్పిటల్ జాయిన్ అయితే రూ. 1లక్ష రూపాయల వరకు ట్రీట్మెంట్ కు క్లెయిమ్ చేసుకొనవచ్చన్నారు. ప్రమాదం జరిగిన వ్యక్తి మరణిస్తే పాలసీ క్లెయిమ్ ఇవ్వడమే కాకుండా వారి పిల్లల చదువు లేదా అమ్మాయి ఉంటే వివాహం నిమిత్తం లక్ష రూపాయల వరకు ఇస్తామన్నారు. ఇది అన్ని రంగాల కోసం రూపొందించిన ప్రమాద బీమా అన్నారు. ప్రతి ఒక్కరూ ఈ పాలసీ తీసుకోవాలని కోరారు. దేశంలో ఎక్కడా ఇటువంటి పాలసీలు ఏ సంస్థ లోనూ లేవన్నారు.బుదవారం ప్రత్యేక మేళా స్థానిక మండపేట పోస్ట్ ఆఫీస్ లో ఏర్పాటు చేసామన్నారు. మండపేట పరిసర ప్రాంతాల్లో ఈ భీమా సేవలకు ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తోందని వారన్నారు.ఈ అవకాశాన్ని అందరు సద్వినియోగ పరచుకోవాలనీ పోస్టల్ ఉద్యోగులు కొండపల్లి సూర్య నారాయణ, కె.వి.నారాయణరావు లు కోరారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ పోస్ట్ మాస్టర్ టి. పుల్లేశ్వరరావు కే ఈశ్వరరావు, జి వెంకట్రావు, చెల్లి బోయిన శ్రీనివాస్ ,ఎస్ దుర్గాదేవి, ఎం అనూష, తదితరులు పాల్గొన్నారు.

# గంగవరం ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో కంటి వైద్యశిభిరం

**పలమనేరు జూలై 31,(పెన్ పవర్):**3చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఆప్తమాలిక్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న వైద్యులు జి.మధు ఆధ్వర్యంలో గంగవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో మంగళవారం 130మందికి కంటిపరీక్షలు నిర్వహించారు.ఇందులో అయనతో పాటుగా మండల ప్రధాన వైద్యులు డాక్టర్ జె.శ్రీనివాసులు ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించారు.ఇందులో 30మందికి క్యాట్రాక్ట్ సర్జరీకి ఎంపిక చేశారు. వారిని జిల్లా వైద్యాధికారి దృష్టికి పంపి వారి యొక్క ఆదేశానుసారం ఒక తేదీ నిర్ధారించి ఎంపిక కాబడిన 30 మందిని ఆసుపత్రికి తీసుకుని వెళ్లి క్యాట్రాక్ట్ ఆపరేషన్ చేసి వారికి కంటి అద్దములు పంపిణీ చేసి వారి ఇళ్లకు పంపిస్తామని వైద్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్యులు లహరి,హెల్త్ సూపర్ వైజర్ జ్యోతీశ్వర్ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

